

**భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి**


# ప్రజాజ్యోతి ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

బుధవారం 20 ఆగస్టు 2025 పేజీలు : 10


## భారీ వర్షాల వరద

# బాధితులను ఆదుకుంటాం

**పంటలు కొట్టుకుపోయిన రైతులను, ఇళ్లు కొట్టుకుపోయిన బాధితులను అన్ని విధాలా ఆదుకుంటాం**

**ప్రజలు, అధికారులు అప్రమ త్తంగా ఉండాలి**

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణా రావు**



**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 19, ( ప్రజా జ్యోతి)**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ఇల్లు కూలిపోయిన బాధితుల ను అన్ని విధాల ఆదుకుంటామని భారీ వర్షాల వల్ల దెబ్బతి న్న కల్వర్టులు రోడ్లను పునరు ద్ధరిస్తామని ఉమ్మడి ఆదిలాబా ద్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూప ల్లి కృష్ణా రావు స్పష్టం చేశారు. భారీ వర్షాలు యధావిధిగా కు రుస్తున్న దృష్ట్యా ప్రజలు, అధి కారులు అ ప్రమత్తంగా ఉండాలని సూచించారు. ...మిగతా 2లో

## భూభారతిలో భూ సమస్యల పరిష్కారంలో

# సర్వేయర్లదే కీలక పాత్ర

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల ప్రతినిధి ఆగస్టు 19 (ప్రజా జ్యోతి)**

రాష్ట్రంలో నెలకొన్న భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టం-2025 రెవెన్యూ సదస్సులలో భూ సమస్యలపై అందిన దరఖాస్తులను పరిష్కరించడంలో సర్వేయర్లదే కీలక పాత్ర అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2వ బ్యాచ్ లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ ...మిగతా 2లో





## కీలక ఖనిజాల అన్వేషణలో సింగరేణి "బంగారు" అడుగు

వార్త 9లో



## ప్రత్యేక శిబిరం ద్వారా ఉపకర ణాలకు వికలాంగుల ఎంపిక

**..జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

వార్త 12లో

# భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి

## కడెం ప్రాజెక్టును పరిశీలించిన మంత్రి జూపల్లి

కడెం, ఆగస్టు 19 (ప్రజా జ్యో తి)



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కార ణంగా తీవ్రంగా దెబ్బతిన్న ప్రాం తాలను పరిశీలించడానికి వ చ్చిన ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు మంగళవారం కడెం ప్రాజెక్టు ను సందర్శించారు. ప్రాజెక్టులోకి వస్తున్న వరదనీటి ఇన్ఫ్లో, అ వు ట్ ఫ్లో పై ఇంజనీరింగ్ అధి కారుల నుంచి వివరాలు సేక రించారు. ఈ సందర్భంగా మం త్రి మాట్లాడుతూ భారీ వర్షాలు నేపథ్యంలో ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని అన్నారు. ప్రాజెక్టు వద్ద ఎలాంటి ప్రమా దం తలెత్తకుండా ఇప్పటికే 9 కోట్ల రూపాయల నిధులతో మరమ్మతు పనులు పూర్తి చే శామని వెల్లడించారు. వర్షాల ప్రభావంతో లోతట్టు ప్రాంతా లు, గ్రామాల్లో రహదారులు దె బ్బతిన్నాయని, రవాణా సౌక ర్యాన్ని మెరుగుపరచేందుకు చర్యలు తీసుకుంటామని తెలి పారు. భారీ వరదల కారణంగా పంట పొలాలు, నివాస గృహా లు, రహదారులు తీవ్రంగా నష్ట పోయాయని మంత్రి పేర్కొన్నా రు. వర్షాలు తగ్గిన అనంతరం సంబంధిత శాఖలు సర్వే చేసి, నష్టాన్ని అంచనా వేసి, ప్రభు త్వానికి నివేదిక పంపుతాయ ని, అనంతరం బాధితులకు ఆ ర్థిక సాయం అందజేస్తామని హామీ ఇచ్చారు. వరద నీటిలో కొట్టుకుపోయిన ఒక మత్స్య కారుని కోసం గాలింపు చర్య లు జరుగుతున్నాయని, ఆ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని మం త్రి అన్నారు. కడెం ప్రాజెక్టు పరి సర ప్రాంతాల్లో టూరిజం అభి వృద్ధిపై దృష్టి పెట్టి, స్థానిక యు వతకు ఉపాధి అవకాశాలు క ల్పించే చర్యలు చేపడతామని వెల్లడించారు. ప్రజలకు ఎలాం టి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు సమాచారం అందిం చాలని, అవసరమైన సహాయ క చర్యలు వెంటనే చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశిం చారు. వాగులు, నదులు, ప్రా జెక్టు లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలను అప్రమత్తం చే యాలని సూచించారు. ఈ కా ర్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లా ఎస్పీ జానకి షర్మిల, ఎమ్మెల్సీ దండే వి ట్టల్, ఖానాపూర్ ఎమ్మెల్యే వె డ్మ బొజ్జు పటేల్, అదనపు కలె క్టర్లు పైజాన్ అహ్మద్, కిషోర్ కు మార్, ఆర్డీఓ రత్నాకళ్యాణి, అ ధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల వరద బాధితులను ఆదుకుంటాం

### పంటలు కొట్టుకుపోయిన రైతు లను, ఇళ్లు కొట్టుకు పోయిన బాధితులను

### అన్ని విధాలా ఆ దుకుంటాం

### ప్రజలు, అధికారులు అప్రమ త్తంగా ఉండాలి

### ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇ న్చార్జి మంత్రి జూపల్లి కృష్ణా రా వు

(మొదటి పేజీ తరువాయి)

ఆదిలాబాద్ జిల్లాలో భారీ వర్షాలు, ప్ర భావిత ప్రాంతాల క్షేత్రపర్యటన సమీక్ష కార్యక్రమానికి విచ్చేసిన జూపల్లి కృష్ణారావు మంగళ వారం పెన్ గంగ గెస్ట్ హౌస్ కు వచ్చిన సందర్భంగా జిల్లా కలె క్టర్ రాజర్షి షా పూల మొక్క అందించి ఘణంగా స్వాగతం పలికారు. అ నంతరం పోలీస్ గౌరవ వందనం స్వీకరించి వర ద నష్టంపై సంబంధిత అధికా రులతో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆది లాబాద్



జిల్లా జైనాథ్ మండ లం, లక్ష్మీపూర్ గ్రామానికి చెం దిన లాండే దత్తు గత మే నెల 27 న భోరాజ్ మండలంలోని తరోడా వంతెనను దాటడానికి ప్రయత్నిస్తుండగా, అనుకోకుం డా వచ్చిన తీవ్రమైన నీటి ప్ర వాహానికి కొట్టుకుపోయి దుర్మ రణం చెందారు. రాష్ట్ర ముఖ్య మంత్రి సహాయ నిధి (సిఎంఆ ర్ ఎఫ్) నుండి బాధితుడి భా ర్య ఎల్. జ్యోతి కి రూ.5,00,0 00/- (ఐదు లక్షల రూపాయ లు) ఆర్థిక సహాయంగా మం జూరు చేసిన చెక్కును ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు మంగళవారం అందజేశారు. జి ల్లా కేంద్రం లోని



శాంతినగర్ లో వర్షా ప్రభావానికి ఇళ్లు కూలి పోవడం తో జిల్లా ఇంచార్జి మంత్రి 4000 వేల రూపాయ ల నగదును అందించి కిరాణ సరుకులు అందించాలని అధి కారులకు సూచించారు.

భారీ వర్షాలు- వరదలు- నష్టం- సహాయక చర్యలపై మంత్రి జూపల్లి సమీక్షలి

భారీ వర్షాలు, వరదల కార ణంగా వాటిల్లిన నష్టాన్ని అం చనా వేసి నివేదిక ఇవ్వాలని ఉమ్మడి ఆదిలాబాద్ ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అ ధికారులను ఆదేశించారు. ప్రస్తుత వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టం, సహాయక చర్య లపై పెన్ గంగా గెస్ట్ హౌజ్ లో మంత్రి జూపల్లి జిల్లా స్థాయి స మీక్షించారు. చేపట్టాల్సిన సహా యక చర్యలపై అధికారులకు తగిన సూచనలు చేస్తూ, వరద నష్టంపై శాఖల వారీగా సమగ్ర మైన నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఆ నివేదికను సీ ఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసు కెళ్లి, ఆ మేరకు నిధులు కేటా యించాలని కోరతానని తెలి పారు. ప్రత్యామ్నాయ చర్యల్లో భాగంగా వెంటనే సహాయక చర్యలు చేపట్టాలన్నారు. చెరు వులు, కుంటలు, కాల్వలకు గండ్లు పడ్డ చోట యుద్ధ ప్రాతి పదికన మరమ్మతులు చేపట్టా లని సూచించారు. దెబ్బతిన్న రోడ్లను తక్షణమే మరమ్మతు లు చేయాలని, విద్యుత్ సర ఫరాలో తలెత్తే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించా లని చెప్పారు. వ్యాధులు ప్రబ లకుండా చర్యలు తీసుకోవాల ని ఆదేశించారు. ఈ సమావే శంలో ఎమ్మెల్సీ దండే విఠల్, కలెక్టర్ రాజర్షిషా ఎస్పీ అఖిల్ మహాజన్, ఎమ్మెల్యేలు పాయ ల శంకర్, అనిల్ జాదవ్, వెడ్మ బొజ్జు, ఇతర అధికారులు, ప్ర జా ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం అంకోలి లో పర్య టించి తంతోలి వాగును, వర్షా నికి దెబ్బతిన్న పత్తిపంటను పరిశీలించారు. ఈ కార్య క్రమం లో అదనపు కలెక్టర్ శ్యామలా దేవి, ట్రైనీ కలెక్టర్ సలోని, అధి కారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# భూభారతిలో భూ సమస్యల పరిష్కారంలో సర్వేయర్లదే కీలక పాత్ర

(మొదటి పేజీ తరువాయి)



కార్యక్రమానికి భూ కొలతల శాఖ అధికారి శ్రీనివాస్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చట్టాన్ని ప్రవేశపెట్టి రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించిన జరిగిందని, ఈ దరఖాస్తులను రికార్డులతో సరిచూసి క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందని, ఈ ప్రక్రియలో సర్వేయర్ల పాత్ర కీలకమైనదని తెలిపారు. 1971లో ఆనాటి ఉమ్మడి రాష్ట్రంలో భూ రికార్డుల నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో ఇనాం, సీలింగ్ చట్టం ప్రవేశపెట్టి ఒకే సర్వే నెంబర్ లో పెద్ద మొత్తంలో భూ విస్తీర్ణం కలిగిన భూస్వాముల నుండి 10 ఎకరాలు సీలింగ్ చట్టం క్రింద తీసుకోవడం జరిగిందని తెలిపారు. టేనేంట్ యాక్ట్ క్రింద భూస్వాముల నుండి లీజుకు తీసుకుని సాగు చేస్తున్న కౌలుదారుకు హక్కు కల్పించి సీలింగ్ నుండి పట్టా ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఒకే సర్వే నెంబర్లు పట్టా, సీలింగ్, కాంప్లికేషన్ రకాల భూములను గుర్తించి రికార్డుల ప్రకారం చర్యలు తీసుకునేవారని, 1973 -74 నుండి రెవెన్యూ వ్యవస్థ ప్రారంభమైన తర్వాత 100 ఎకరాలలో 10 ఎకరాలు సీలింగ్ పట్టా చేయడం జరిగిందని తెలిపారు. సర్వేయర్లు దరఖాస్తులను రికార్డులతో సరిచూసి క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాలని, సీలింగ్ భూమిని గుర్తించాలని, ప్రభుత్వ భూములను కాపాడాలని తెలిపారు. ప్రస్తుతం వచ్చే దరఖాస్తులను రిజిస్ట్రేషన్, మార్పులు, భూధార్ గుర్తింపు, ఇతర ఆధారాలను పరిశీలించి సీలింగ్, పట్టా, 38-ఈ, ప్రభుత్వ భూములను గుర్తించాలని, ప్రభుత్వ ఆస్తులను కాపాడడంలో సర్వేయర్ల పాత్ర కీలకమైనదని తెలిపారు. పట్టాదారులు తమ భూమి అభివృద్ధి సమయంలో రోడ్లకు కొంత భూమిని కేటాయించాలని, ఈ విషయంపై పట్టాదారులకు వివరించాలని, దరఖాస్తు సమయంలో వివరాలను పూర్తిగా పరిశీలించాలని తెలిపారు. మొదటి విడతలో ఎంపికైన 162 మంది లైసెన్స్ డ్ సర్వేయర్లకు శిక్షణ అందించి, 2వ విడతలో 169 మందికి శిక్షణ అందించడం జరుగుతుందని, సర్వేయర్లు శిక్షణలో చట్టంలోని పూర్తి వివరాలు తెలుసుకోవాలని, తమ విధులను పూర్తి పారదర్శకంగా,నిష్పక్షపాతంగా నిర్వర్తించాలని, అసలైన పట్టాదారులు, ప్రభుత్వ భూములను కాపాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## బెడ బుడగ జంగం ఆధ్వర్యం లో నగర భోజనం

ొఇచ్చోడ, ఆగష్టు 19, (ప్రజా జ్యోతి)

ొఇచ్చోడ బేడ బుడగ జంగం ఆధ్వర్యంలో నగర భోజనం, భజన కార్యక్రమం నిర్వహిం చారు.ఈ కార్యక్రమంలో పాడి పంటలు పశుసంపదలు సిరి సంపదలు అందరికీ చేకూరా లని ఈ కార్యక్రమాన్ని ప్రతి సం వత్సరం శ్రావణమాసం లాస్ట్ వారంలో నిర్వహించి గ్రామ దే వతలకు హనుమాన్ దేవునికి పూజలు నిర్వహించి భక్తి శ్రద్ధ తో చేసి సాయంత్రం నాలుగు గంటల సమయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరి గింది. ఈ కార్యక్రమంలో భా గంగా బేడ బుడగ జంగం సం ఘం పెద్ద మనుషులు కార్య ని ర్వాహక సభ్యులు, ఆడ పడు చులు పిల్లాపాపలతో సహా జ రుపుకున్నారు.



# ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి....

**ఆదిలాబాద్ టౌన్. ప్రజాజ్యోతి 19**



ఆదిలాబాద్ జిల్లా బేల మండలం లో ఏకతాటిగా కురిసిన వర్షాలకు, పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని మంగళవారం రోజున బేల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కళ్ళేం ప్రమోద్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు మండలంలోని ఖోగ్దూర్ ,మా%శీ%గ్రుడ్ గ్రామాలలో మంగళవారం మండల బిఆర్ఎస్ నాయకుల తో పంట నష్టపోయిన రైతుల చేళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ప్రమోద్ రెడ్డి మాట్లాడుతూ పంట నష్టపోయిన రైతులకు తక్షణ సహాయం కింద రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బిఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన ఆందోళన కార్యక్రమలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు మస్కె తేజరావు,యువ నాయకుడు సతీష్ పవార్,ఠాక్రె మంగేష్,విశాల్ గోడే,మనోజ్ గేడామ్, గ్రామస్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సంఘం కార్యదర్శిగా పిస్పాటి వెంకటప్పయ్య



**ఖానాపూర్ ఆగస్టు 19 (ప్రజాజ్యోతి)**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణం శివాజీ నగర్ కు చెందిన మాజీ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు పిస్పాటి వెంకటప్పయ్య తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సంఘ కార్యదర్శిగా నియమితులయ్యారు రాష్ట్ర బ్రాహ్మణ సంఘం ఎన్నికల పోరుగడ్డ( ఓరుగల్లు )వరంగల్ కేంద్రంలో నిర్వహించగా అందులో ఖానాపూర్ వాసుకి కార్యదర్శిగా నియమించడం పట్ల నిర్మల్ ఖానాపూర్ ప్రాంత బ్రాహ్మణ సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి.

## తరోడా వాగులో కొట్టుకుపోయి న బాధితుని కుటుంబానికి రూ 5 లక్షలు

### ఆర్థిక సాయం చెక్కు అందించి న ఇంచార్జ్ మంత్రి జూపల్లి



**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 19, (ప్రజా జ్యోతి)**

ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మం డలం, లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన లాండే దత్తు గత మే 27 న భోరాజ్ మండలంలోని తరోడా వంతెనను దాటడానికి ప్రయత్నిస్తుండగా, అనుకోకుం డా వచ్చిన తీవ్రమైన నీటి ప్రవా హానికి కొట్టుకుపోయి దుర్మర ణం చెందారు. ఈ విషాద సం ఘటనపై ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా నివేదికను ప్రభుత్వానికి సమర్పించారు. ప్రభుత్వం ఈ అంశాన్ని సవివ రంగా పరిశీలించి, రాష్ట్ర ము ఖ్యమంత్రి సహాయ నిధి (సిఎం ఆర్ఎఫ్) నుండి బాధితుడి భా ర్య ఎల్. జ్యోతికి రూ. (5,0 0,000) ఐదు లక్షల రూపాయ లు ఆర్థిక సహాయం మంజూరు చేసిన చెక్కును ఇంచార్జి మం త్రి జూపల్లి కృష్ణారావు అందజే శారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం, బాధిత కుటుంబా నికి ప్రగాఢ సానుభూతిని తె లియజేస్తూ, ఈ ఆర్థిక సహా యం వారి జీవితంలో కొంత ఉ పశమనాన్ని కలిగించాలని ఆకాంక్షించారు.

### ఇన్చార్జ్ మంత్రి కి విన్నవించిన ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 19, (ప్రజా జ్యోతి) ఆదిలాబాద్ జిల్లాలో గత నా లు గు రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి నియోజకవర్గం లో భారీగా పంట నష్టం ఆస్తి న ష్టం జరిగిందని ఎమ్మెల్యే పా యల్ శంకర్ అన్నారు. జిల్లాలో వరద నష్టం పై సమీక్షించేందు కు ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి వచ్చిన జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు తో నిర్వ హిం చిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సం దర్భంగా నియోజకవర్గ పరిధి లో నష్టపోయిన పంట వివరా లు. అందేవిధంగా పలు ఇళ్ల ల్లో కి వరద నీరు రావడంతో జ రిగిన ఆస్తి నష్టం, ప్రజలు పడ్డ ఇబ్బందులను, రైతులు పడు తున్న ఆవేదనను ఎమ్మెల్యే పా యల్ శంకర్ మంత్రి దృష్టికి తీ సుకెళ్లారు. అంకోలి లో నష్ట పో యిన రైతు జక్కుల గంగన్న కొ ట్టుకు పోయిన పంటను పరిశీ లించారు.

# ఎడతెరపి లేని వానలతో అతలాకుతలం

### ప్రాజెక్టుల వరద గేట్లు ఎత్తివేత

### జలమయమైన రహదారులు

### అనుక్షణం అప్రమత్తమైన కలెక్టరు

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఆగష్టు 19 ,( ప్రజాజ్యోతి ).**



నిర్మల్ జిల్లాలో గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలతో జన జీవనం అతాలకుతలమైంది. ప్రధాన ,పల్లె రోడ్లు జలమయమై రాక పోకలు స్థంబించాయి. విస్తారంగా వర్షంతో వరద ఇన్ ఫ్లో పెరగి శ్రీ రాంసాగర్, కడం వరద గేట్లు ఎత్తవేశారు. జిల్లా కలెక్టరు అభిలాష అభినవ్ అనుక్షణం వరద పరిస్థితులను సమీక్షిస్తూ పర్యవేక్షణ చేశారు. అధికారులను అప్రమత్తం చేస్తూ లోతట్టు ప్రజలకు ఇబ్బంధులకు గురవకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకున్నారు . రైతుల పంట నీట మునిగి తీవ్ర నష్టం వాటిల్లింది .వరుసగా కురుస్తున్న వర్షం ప్రజల సాధారణ జీవనంకు తీవ్ర ప్రభావాన్ని కలిగించింది. చిరు వ్యాపారుల, నిత్యావసరాల క్రయ విక్రయాలకు నానలతో అవస్థల పాలయ్యారు. పాఠశాల, కళాశాల విద్యార్థులు విద్యాసంస్థలకు చేరుకోవడం గగనమైంది. శ్రీరాంసాగర్ ,కడం,స్వర్ణ ఆయన ప్రాజెక్టు పరివాహక గ్రామాల ప్రజలు కొంత ఆందోళన చెందినప్పటికి కలెక్టరు అనుక్షణం అప్రమత్తంగా వ్యవహరించడం వలన కుదుట పడ్డారు. కలెక్టరు వరద నీటిని అధికారులతో సమీక్షిస్తూ ఎప్పటికప్పుడు వరద గేట్లను ఎత్తి వేసేలా స్వయాన పర్యవేక్షించారు. ఇక గోదావరి నదిపై ఉన్న శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు ఎగువ ప్రాంతాల నుంచి వరద ఓటెత్తుతుంటే దీంతో అధికారులు ప్రాజెక్టు 39 గేట్లు ఎత్తి 2,26,867 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు ఎగువ నుండి ప్రాజెక్టుకు 1,25,400 క్యూసెక్కుల ఇంట్లో వస్తుందని ప్రాజెక్టులు అధికారులు తెలిపారు ప్రాజెక్టులో సోమవారం సాయంత్రం నాటికి1089 . 1 అడుగులు ( 73.749టీఎంసీ) మేర నీటి మట్టం ఉన్నట్లు అదికారులు తెలిపారు. కొండంత ఆశతో పంటలు వేసిన రైతన్నకు ఎడతెరపి లేని వాన అడియాశ చేసింది సోయ, పత్తి వర్షానికి నేల కోరిగింది. వరి పంట నీట మునిగి తీవ్ర నష్టం కలిగిచింది.



## చల్ల గుంజ ఎక్కి ఉట్టి పగుల గొట్టి





**లక్ష్మణ చా ద, ఆగస్టు 19 (ప్రజా జ్యోతి)**

మండల కేంద్రంలో ఇటీవల జరిగిన శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని సోమవారం రోజున రాత్రి గ్రామంలో ప్రతీ సంవత్సరము ఆనవాయితీగా వస్తున్న చల్ల గుంజ పోటీని గ్రామంలో నిర్వహించారు. ఈ పోటీలో చల్ల గుంజ ఎక్కే వారిపై గ్రామస్తులు చల్లను, వెన్నను చల్లడంతో గుంజ జారడం వలన ఎక్కేవారు పైకి కిందికి వస్తారు.ఎవరైతే యువకులు పట్టుదలతో ముందుకొచ్చి చల్ల గుంజ పాకుతూ పైన కట్టిన ఉట్టిని పగుల గొట్టి గుంజకు కట్టిన బహుమతిని అందుకొని కిందికి వస్తారో వారిని గ్రామస్తులు విజేతలుగా ప్రకటిస్తారు.లక్ష్మణ చాంద గ్రామానికి చెందిన యువకుడు లక్కల రజనీకాంత్ పట్టుదలతో గత రెండు సంవత్సరాల నుండి చల్ల గుంజ పోటీల్లో గెలుస్తు ఈ సంవత్సరం కూడా చల్లగుంజ పాకి ఉట్టిని కొట్టి బహుమతిని అందుకున్నారు. ఇప్పటివరకు వరుసగా మూడుసార్లు ఈ పోటీలో గెలవడంతో స్నేహితులు, గ్రామస్తులు రజనీకాంత్ ను అభినందించారు.

## వినాయక చవితిశాంతియుతంగా ఉత్సవాలు జరుపుకోవాలని



**నార్నూర్19 ప్రజా జ్యోతి**

వినాయక ఉత్సవాలను శాంతి యుతంగాజరుపుకోవాలని సిఐ ప్రభాకర్లిసర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బాణోత్ గజానంద్ నాయక్ సూచించారు. లినార్నూర్ సీఐ ప్రభాకర్ ఆధ్వర్యంలో అన్ని వర్గాల నిర్వహించి శాంతి వినాయక ఉత్సవాలను భక్తి భావంతో ఇతరులకు ఇబ్బంది కలగకుండా నిర్వహించుకుందామని డీజకు అనుమతి లేదని పేకాట ఆడితే చర్యలు తీసుకుంటామని కార్యక్రమంలో ఎస్ఐ అఖిల్, బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు రెడ్డీ నాయక్, సార్ మేడి దుర్గ పటేల్, బీరుజులాల్, పి ఎస్ ఇంచార్జ్ చైర్మన్ సురేష్ బిజెపి మండలి సభ్యులు పాల్గొన్నారు.

# భారీ వర్ష ప్రభావిత ప్రాంతాలపై నిర్వహించిన సమీక్ష సమావే శానికి హాజరైన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

## దేగామ ప్రాజెక్టు నిర్వాసితుల కు ఇళ్లు మంజూరు చేయాలి

## ఇచ్చొడ ఆశ్రమ పాఠశాలకు శాశ్వత గోడ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి

## బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్



**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 19, (ప్రజా జ్యోతి)**

గత మూడు రోజుల నుంచి జి ల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కు బోథ్ నియోజకవర్గంలోని 10 మండలాల్లో 20 వేల ఎక రాల వరకు పంట నష్టం జరిగిం దని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జా ధవ్ అన్నారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని పెన్ గంగా భ వన్ లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులతో నిర్వహించి న సమీక్ష సమావేశానికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ హాజర య్యారు. ఈ సందర్భంగా ఎ మ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లా డుతూ బోథ్ ఎస్టీ నియోజకవ ర్గంలో అనేకమైన బీద కుటుం బాలు కేవలం పంటపైనే ఆధా రపడి జీవనం కొనసాగిస్తారని అలాంటి వారికి ఈ భారీ వర్షా ల పట్ల తీవ్ర ఇబ్బందులు ఎదు రవ్వడం బాధాకరమని,కేవలం బోథ్ నియోజకవర్గం లోనే 20 వేల ఎకరాలకు పైగా పంట న ష్టం జరిగిందని, కావున వారం దరికీ సర్వే త్వరగా పూర్తి చేసి నష్టపరిహారం అందేలా చూడా లని కోరారు. అదేవిధంగా బ జార్ హత్నూర్ మండలంలోని దేగామ ప్రాజెక్టు నిర్వాసితుల కు తీవ్ర నష్టం కలిగిందని వారి కి పక్క ఇండ్లు మంజూరు చే యాలని కోరారు. ఇచ్చొడ ఆశ్ర మ పాఠశాలలో భారీ వరద చేరి విద్యార్థినీ లకు ఇబ్బందు లు ఎదురవుతున్నాయని అ న్నారు. దానికి పక్కా కాంపౌం డ్ వాల్ నిర్మించాలని కోరారు.

# ముధోల్ కు 45.15 కోట్లతో అ డ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ మం జూరు

## ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్



**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 19, (ప్రజా జ్యోతి)**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ని ముధోల్ లో 45.15 కోట్లరూ పాయల నిధులతో అడ్వాన్స్ డ్ టెక్నాలజీ సెంటర్ ను ఏర్పా టు చేయనున్నామని ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్ తెలి పారు.గతంలో ఇక్కడ ఐటిఐ కళశాల ( టెక్నాలజీ సెంటర్ ) మంజూరు చేయాలని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఐటి శాఖ మంత్రిని కోరడం తో పాటు అ సెంబ్లీ లో ప్రస్తావించడం తో ముధోల్ లో ఎ.టి.సి.సెంటర్ ఏర్పాటు కు గ్రీన్ సిగ్నల్ ఇవ్వ డం సంతోషకర మన్నారు. ఈ కేంద్రం ద్వారా విద్యార్థులకు ఎంతో ప్రయోజన కరంగా ఉం టుందన్నారు. కార్మిక, ఉపాధి కల్పన ఆధ్వర్యంలో టాటా టె క్నాలజీ భాగస్వామ్యంతో కేం ద్రం కొనసాగుతుందన్నారు. వి ద్యార్థులకు,నిరుద్యోగ యువత శిక్షణ ఇచ్చి ఉద్యోగాల్లో అవకా శం కల్పిస్తారన్నారు. ఎ.టి.సి. ఏర్పాటు కావడం శుభసూచక మన్నారు. 45 కోట్ల నిధులతో భవన నిర్మాణాలు, యంత్రా లు, కంప్యూటర్ లు, ఇతరత్రా సౌకర్యాలు కల్పిస్తారన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వానికి టా టా కంపెనీ కి ఎమ్మెల్యే ధన్య వాదములు తెలిపారు.

# నిపాని, పిప్పలకోటిలో నష్టపో యిన పంటలను పరిశీలించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ గ

**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 19, (ప్రజా జ్యోతి)**

భీంపూర్ మండలంలోని నిపా ని, పిప్పలకోటి గ్రామాల్లో భారీ వర్షానికి నష్టపోయిన పంట పొ లాలను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మంగళ వారం పరిశీ లించారు. ఈ సందర్భంగా ఎ మ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లా డుతూ మండల వ్యవసాయ అధికారికి నష్టపోయిన ప్రతీ గుంట భూమిని కూడా సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. నష్టపోయిన ప్రతీ రైతుకు



న్యా యం జరిగేంత వరకు పోరాడు తామని అన్నారు. ఈ కార్యక్ర మంలో అధికారులు, నాయకు లు, రైతులు పాల్గొన్నారు.



# ఫోటో ఎన్నో జ్ఞాపకాలను గుర్తు చేస్తుంది

## ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్



**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 19, (ప్రజా జ్యోతి)**

ఫోటో ఎన్నో జ్ఞాపకాలను గుర్తు చేస్తుందని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ప్రపంచ ఫోటో గ్రఫీ దినోత్సవ పురస్కరించు కొని ఆదిలాబాద్‌లో జిల్లా ఫో టో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అ సోసియేషన్ ఆధ్వర్యంలో ఏ ర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ఫోటోగ్రాఫర్ సృష్టికర్త లూయిస్ డాగ్యురే చి త్రపటానికి పుష్పాంజలి ఘటిం చారు. అనంతరం ఉత్తమ ఫో టోగ్రాఫర్లకు బహుమతులు అందజేశారు. మెగా రక్తదాన శి బిరాన్ని ఏర్పాటు చేశారు. ఫో టోగ్రాఫర్లు తీసే చిత్రాలు పది లంగా నిలిచిపోతాయని, ఎప్ప టికీ గుర్తుండిపోయేలా, అందం గా కనిపించేలా వీడియోలు తీ యడం వారికే సాధ్యమని అ న్నారు. సంఘం అభివృద్ధికి త నవంతు కృషి చేస్తానని పేర్కొ న్నారు.ఈ కార్యక్రమంలో ఫొ టో వీడియో గ్రాఫర్స్ అసోసి యేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మహేష్, విజయ్ కుమార్, జి ల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శు లు దొడ అశోక్, హరికృష్ణ, ఉ పాధ్యక్షుడు ప్రవీణ్, జిల్లా గౌర వ సలహదారులు అనిల్ దేశ్ పాండే, గౌరవ అధ్యక్షుడు ము రళిధర్, కోశాధికారి సంతోష్, విశాల్ పాల్గొన్నా రు.



# ఇంచార్జ్ మంత్రి జూపల్లికి ఘ ణంగా స్వాగతం పలికిన టీ పీ సీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సు గుణక్క, బోరంచు శ్రీకాంత్

**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు, 19, (ప్రజా జ్యోతి)**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వ ర్షాల కారణంగా పంట నష్టాన్ని పరిశీలించేందుకు ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు మంగళవారం ఆదిలాబాద్ జి ల్లాలో పర్యటించారు. జిల్లా కేం ద్రానికి వచ్చిన మంత్రికి టీపీసీ సీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సు గుణక్క, తెలంగాణ రాష్ట్ర కి సాన్ కాంగ్రెస్ ప్రధాన కార్యద ర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి లు మావల బైపాస్ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల తో కలిసి ఘనంగా స్వాగతం పలికారు. శాలువాతో సన్మా నం చేసి, జిల్లాలో వర్షాల ప్రభా వం పై సమగ్ర వివరాలు అంద జేశారు.భారీ వర్షాల కారణంగా నీటమునిగిన పంటలు, కొట్టు కుపోయిన రహదారులు, దెబ్బ తిన్న గృహాల పరిస్థితిని సుగు ణ క్క మంత్రి కి వివరించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చై ర్మన్ అడ్డి బోజారెడ్డి, గ్రంథాల య చైర్మన్ మల్లెపూల నర్స య్య, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్ర ధాన కార్యదర్శి బోరంచు శ్రీ కాంత్ రెడ్డి, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల అ ధ్యక్షులు తదితరులు పాల్గొ న్నారు.





# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

### జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు



**కడెం,ఆగస్టు19(ప్రజా జ్యోతి)**

పాఠశాల ల్లో చదువు కుంటు న్న విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు అన్నారు. మండ లంలోని అంబారి పేట గ్రామం లో గల ఉన్నత పాఠశాలను ని ర్మల్ జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు ఆకస్మికంగా సంద ర్శించారు. ఈ సందర్భంగా పా ఠశాలలోని ఉపాధ్యాయుల బో ధన డైరీ లను పరిశీ లించారు. అనంతరం విద్యార్థుల సామ ర్థ్యాలను పరీక్షించారు. అదే వి ధంగా పాఠశాల గ్రంథాలయ నిర్వహణ గురించి తెలుసు కు ని ఉపాధ్యాయులను ప్రశంసించారు. విద్యార్థుల హాజరు శాతం అన్ని వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేయాలని, విద్యా ర్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనాలు అందించాలని తెలి పారు. వీటితో పాటుగా పాఠశాల అన్ని రికార్డులను పరిశీ లించి తగిన సూచనలు చేశారు. ఇందులో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు ప్రేమ దాస్, ఉపాధ్యాయులు లక్ష్మీ నర్సయ్య, గణేష్, సునీత, సురే ఖ, దయారం, సాగర్, కొండమ చారి, పద్మజ తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇం చార్జ్ మంత్రి జూపల్లి తో కలిసి శ్రీరాంసాగర్, కడెం ప్రాజెక్ట్ లను పరిశీలించిన మాజీ ఎంపీ

**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 19, (ప్రజా జ్యోతి)**

నిజామాబాదు జిల్లా బాల్కొం డ మండలంలోని (పోచంపా డు) శ్రీరాంసాగర్, నిర్మల్ జిల్లా కడెం మండలంలోని కడెం ప్రా జెక్ట్ లను



మంగళవారం ఉమ్మ డి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపెల్లి కృష్ణారావు తో కలిసి మాజీ ఎంపీ, రాజ్ గోండ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు సో యం బాపూ రావు పరిశీ లించారు. ప్రాజెక్టు లో నిల్వ ఉ న్న నీటిమట్టం, దిగువన వదిలే నీటి మట్టం వివరాలను స్థానిక అధికారులను అడిగి తెలుసు కున్నారు. భారీ వర్షాలు ఉన్న నేపథ్యంలో అధికారులందరు అప్రమత్తంగా ఉండాలని, ఏ ఒక్క ప్రజానీకానికి హాని కాకుం డా ప్రజా ప్రభుత్వం అన్ని చర్య లు తీసుకుంటుందన్నారు. అ నంతరం వరద ప్రభావిత ప్రాం తాలను పరిశీలించి భాదితుల కు ప్రభుత్వం అండగా ఉంటుం దని భరోసా కల్పించారు. మం త్రి వెంట సోయం బాపూరావు తో పాటు మాజీ మంత్రి ఇంద్రక రణ్ రెడ్డి, పలువురు పార్టీ నా యకులు ఉ న్నారు.




# నష్టపోయిన పంట పొలాలను పరిశీలిస్తూ బైకు పై ఎమ్మెల్యే అనిల్ జాధవ్ సుడిగాలి పర్య టన

### రూ. 25 వేల నష్టపరిహారం కొరకు వచ్చే అసెంబ్లీ సమావేశం లో నిలదీస్తా ప్రభుత్వంపై ఒత్తిడి వచ్చేలా న ష్ట పరిహారం విషయాన్ని కేసీఆ ర్, కేటీఆర్ లదృష్టికి తీసుకెళ్తా





**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 19, (ప్రజా జ్యోతి)**

భారీ వర్షాలతో నీట మునిగిన పంట పొలాలను పరిశీలించేం దుకు భీంపూర్ మండలంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ బైకుపై సుడిగాలి పర్యటన చే పట్టారు. ఈ సందర్భంగా మం డలంలోని మహారాష్ట్ర సరిహ ద్దు ప్రాంతం అయిన కరంజి, గో ముత్రి, అంతర్గావ్, అర్లి, వడూ ర్, గుబిడి, ధనోర, భీంపూర్, క రణ్ వాడి, పెన్ గంగాప్రభావిత గ్రామాల్లో నీట మునిగిన పంట పొలాలను పరిశీలించి నష్ట పో యిన రైతుల కు అండగా ఉం టా మని ధైర్యం కల్పించారు. నష్టపోయిన ప్రతీ రైతుకు నష్ట పరిహారం అందేలా ప్రభుత్వం పై ఒత్తిడి తీసు కొస్తానని తెలి పారు. ప్రభుత్వం పై మరింత ఒ త్తిడి వచ్చేలా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి రైతు పక్షపాతి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు.

# దళితులు, గిరిజనులకు ఎస్సి, ఎస్టీ, కమిషన్ అండ

### రాష్ట్ర ఎస్సి,ఎస్టీ కమిషన్ చై ర్మన్ బక్కి వెంకటయ్య




**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు, 19 (ప్రజా జ్యోతి)**

రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ లకు క మీషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలంగాణ రాష్ట్ర కమీషన్ చైర్మన్ బక్కి వెంకట య్యఅన్నారు.రాష్ట్ర కమిషన్ కార్యాలయంలో ఎస్సి, ఎస్టీ, క మిషన్ చైర్మన్ బక్కి వెంకట య్య వివిధ కేసులపై విచారణ జరిపారు.తెలంగాణ రాష్ట్ర ఎస్సి,ఎస్టీ కమిషన్ కార్యాల యం బషీర్ బాగ్ పరిశ్రమ భవ న్ లో మంగళవారం నిర్మల్, న ల్గొండ, మల్కాజిగిరి జిల్లాలకు సంబంధించిన భూ సమస్యల పై బాధితులు కమిషన్ ను ఆ శ్రయించగా జాయింట్ కలెక్టర్, డిఎస్పీ, ఎ ఎస్పీ, ఆర్డీవో లు, ఎమ్మార్వోలను విచారించారు. బాధితులకు న్యాయం చేయా లని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సూచించింది. ఈ సమావేశం లో చైర్మన్ వెంకటయ్య తో పా టు కమిషన్ సభ్యురాలు కుస్రం నీలాదేవి, సభ్యులు కొంకటి ల క్ష్మీనారాయణ, రేణిగుంట్ల ప్రవీ ణ్, నెనావత్ రాంబాబు నాయ క్, జిల్లా శంకర్, ఎస్సీ, ఎస్టీ క మిషన్ సెక్రటరీ పాండా దాస్ ఐఏఎస్, డిప్యూటీ డైరెక్టర్ చర ణ్ దాస్ లు ఉన్నారు.

# మంత్రి పర్యటన రద్దు చేసినా మీకు నేనున్నా

### ఏ సమయంలో పిలిచిన వస్తా

### తలమడుగు పర్యటనకు మం త్రి కోసం రాత్రి వరకు ఎదురు చూసిన రైతుల వద్దకు చేరిన ఎమ్మెల్యే అనిల్ జాధవ్

**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 19, (ప్రజా జ్యోతి)**

జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు తలమడుగు మం డల పర్యటన కొరకు వస్తున్నా రని రాత్రి వరకు రైతులు రోడ్డు పై వేచిచూశారు. గమనించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ తక్షణమే రాత్రి సమయంలోనే తలమడుగు మండలంలోని కొ త్తూరు, తలమడుగు రైతుల వద్దకు చేరి పంటలను పరిశీ లించారు. అనంతరం చర్చి కా లనిలో నీట మునిగిన ఇళ్లను పరిశీలించారు. మంత్రి పర్యట న రద్దు చేసుకొని వెళ్లిపోయినా మీకోసం ఏ సమయాన్నైనా లె క్క చేయకుండా వస్తా అని ఎ మ్మెల్యే అనిల్ జాధవ్ భరోసా ఇచ్చారు. అనంతరం వేచి చూ స్తున్న మహిళలతో మాట్లాడి మీకోసం ప్రభుత్వంతో కొట్లాడు తానని అన్నారు. వీరి వెంట ఎ మ్మార్వో, ఎంపిడిఓ, మండల వ్యవసాయ అధికారి, నాయ కులు, రైతులు ఉన్నారు.



# తాండూర్ లో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలు. . .

**తాండూర్ ఆగష్టు 19 (ప్రజా జ్యోతి)**

తాండూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మోకు దెబ్బ నాయకులు ,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ రాష్ట్ర అధికార ప్రతినిధి, బుసారపు మొండి గౌడ్, రాష్ట్ర నాయకులు తాళ్లపల్లి శంకర్ గౌడ్, జిల్లా కార్యదర్శి పెరుమాండ్ల భాస్కర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి బురగడ్డ పుణ్ణం గౌడ్, చీకటి వేంకటేశ్ గౌడ్, చీకటి మొండి గౌడ్,రవి గౌడ్,గాజుల రమేష్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎండి ఈసా, జిల్లా ఉపాధ్యక్షుడు సూరం రవీందర్ రెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు పులుగం తిరుపతి, మాజీ ఎంపీపీ సిరంగి శంకర్, బీఆరెస్ నాయకులు మాసాడి శ్రీరాములు, కాంగ్రెస్ నాయకులు చొప్పదండి నరేష్, మాజీ ఉప సర్పంచ్ చిర్ల రాజేశం కుమాం పాల్గొన్నారు.



# ఉత్తమ సేవలు అందించిన జిల్లా ఉపాధ్యాయురాలికి అవార్డు ప్రధానం

## ..జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్య




**మంచిర్యాల ప్రతినిధి ఆగస్టు 19 (ప్రజా జ్యోతి):**

2022, 2023 సంవత్సరాలలో ఉర్దూ ఉపాధ్యాయులుగా విశేష సేవలు అందించిన వారికి తెలంగాణ ఉర్దూ అకాడమీ ఉత్తమ ఉర్దూ ఉపాధ్యాయుల అవార్డులను అందించడం జరిగిందని, ఈ క్రమంలో జిల్లాలోని జన్నారం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా పని చేస్తున్న రజియా భాను అవార్డు పొందారని జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్య ప్రకటనలో తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 173 మంది ఉపాధ్యాయులు ఈ గౌరవాన్ని పొందారని, నిబద్ధతతో పని చేసి సేవలు అందించిన వారికి ప్రత్యేక గుర్తింపు ఇవ్వడం జరిగిందని తెలిపారు. హైదరాబాద్ లో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎ. లక్ష్మణ్ కుమార్, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహిర్ బిన్ హందాన్ ల చేతుల మీదుగా ప్రశంసా పత్రం తో పాటు 25 వేల రూపాయల నగదు బహుమతి అందించారని తెలిపారు. రజియా భాను పాఠశాలలో నాణ్యమైన ఉర్దూ బోధన తో పాటు విద్యార్థుల భాష నైపుణ్యాలు, సాంస్కృతిక విలువలు పెంపొందించడంలో కీలక పాత్ర పోషించారని, పిల్లల సంరక్షణ కొరకు చైల్డ్ కేర్ కార్యక్రమాలు నిర్వహించి, తాత్కాలిక భవనాల స్థానంలో శాశ్వత భవనాల ఏర్పాటు, మౌలిక వసతుల కల్పనకు కృషి చేశారని తెలిపారు.

# సిర్పూర్(టి) ఎమ్మెల్యే తన నివాసంలోరెండవ రోజు కొనసాగితున్న నిరవధిక నిరాహార దీక్ష




**కాగజ్ నగర్: ఆగస్ట్ 19, ప్రజా జ్యోతి న్యూస్:**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) నియోజకవర్గంలోని కాగజ్ నగర్ మండలం ఉన్న సిర్పూర్ (టి) ఎమ్మెల్యే తన నివాసంలో రెండవ రోజు కొనసాగిస్తున్న నిరాహార దీక్ష ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబును పరీక్షిస్తు న్న వైద్యులు ఎమ్మెల్యే మాట్లాడుతూ! కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాను టైగర్ కన్జర్వేషన్ రిజర్వ రుగాప్రకటిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 49 ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా పోడు భూముల సమస్యను పరిష్కరించేందుకు చొరవ తీసుకోవాలని శాసనసభ స్పీకర్ కు లేఖ రాసానని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 49 రద్దుచేసి పోడు భూముల సమస్య ను పరిష్కరించే వరకు నిరవధిక నిరాహార దీక్ష విరమించేది లేదని అన్నారు.పోడు రైతుల సమస్యలను పరిష్కరించాలని కాగజ్ నగర్ డివి జన్ అటవీశాఖ కార్యాల యాన్ని ముట్టడికి పిలుపు నిచ్చిన సందర్భంగా ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబును హౌస్ అరెస్ట్ చేసి బిజెపి పార్టీ నాయకులను ఎక్కడికి అక్కడే అరెస్టు చేసి వివిధ పోలీస్ స్టేషన్లో తరలించా రని అన్నారు. ఈ అక్రమ అరెస్టులతో ఒరిగేది ఏమీ లేదని,అరెస్టు చేయడం కాదు జీవో 49 ని వెంటనే రద్దుచేసి పోడు రైతుల భూ సమస్యలను పరిష్కరిం చాలని అన్నారు లేని. ఎడల రానున్న రోజుల్లో జిల్లా వ్యాప్తంగా పోడు రైతులతో కలిసి ఆందోళన కార్యక్రమాలను ముమ్మరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు తో పాటు నాయకులు పాల్గొన్నారు.

# మంచిర్యాలలో జరిగే వినాయక నవరాత్రులను క్రమశిక్షణతో ,ప్రశాంతంగా భక్తీ శ్రద్దలతో జరుపుకోవాలి

## మంచిర్యాల హిందూ ఉత్సవ సమితి






**మంచిర్యాల, 19, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

మంచిర్యాలలో జరిగే వినాయక నవరాత్రులను క్రమశిక్షణతో ,ప్రశాంతంగా భక్తీ శ్రద్దలతో జరుపుకోవాలని ఈ నెల 27 న బుధవారం నాడు వస్తున్న వినాయక చవితి పండుగ వేడుకలను ప్రతి ఒక్కరు కన్నుల పండుగలాగా జరుపుకోవాలని మంచిర్యాల హిందూ ఉత్సవ సమితి కమిటి సభ్యులు కోరారు. మంగళవారం హిందూ ఉత్సవ సమితి మంచిర్యాలఆధ్వర్యంలో పట్టణంలోని స్నేహ కన్వెన్షన్ హాల్ లో వినాయక నవరాత్రుల ఏర్పాట్లపై విస్తృత స్తాయి సమావేశాన్ని నిర్వహించారు. గణేష్ మండపాల నిర్వహణ నిమజ్జన కార్యక్రమంలో క్రమశిక్షణతో గణేశ్ నవరాత్రులు జరుపుకోవాలని సమావేశం లో తీర్మానించారు . వినాయక చవితిని భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని అలాగే హిందు త్వసమితి ఆధ్వర్యంలో నిమజ్జ నేర్పాట్లను అధికార సహకారంతో నిర్వహించడం జరుగు తుందని తెలిపారు . మంచిర్యాల పట్టణ లో ప్రతి సంవత్సరం ఆనవాయితీగా వస్తున్న అనంత పద్మనాభ చతుర్ధి రోజున నిమజ్జనం చేయాలని హిందూ ఉత్సవ సమితి నిర్ణయించ డం జరిగినదని , హిందూ బంధువులందరం మన సంస్కృతి సాంప్రదాయా లను , సనాత ధర్మం గొప్పతనాన్ని భవిష్యత్ తరాలకు తెలియజేయాలన్నారు ఈ కార్యక్రమం లో పాల్గొన్నఆర్ ఎస్ ఎస్ జిల్లా కార్యవహా కోడిప్యాక కృష్ణ భాస్కర్ , నగర కార్యవహా పర్వతాల నర్సయ్య , హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు డాక్టర్ రాజ్ కిరణ్ , ప్రధాన కార్యదర్శి కర్ణకంటి రవీందర్ కోశాధికారి ముస్త్యాల కృష్ణ ఫైర్ అఫెసుర్ సత్యనారాయణ , ,ఉపాధ్యక్షులు పూదరి ప్రభాకర్, బోని హరికృష్ణ,శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, బద్రీనారాయణ నవీన్ తఫితర్తులు పాల్గొన్నారు.

# నర్సాపూర్ ప్రధాన రహదారి నుండి బెజ్జాల వరకు ఫారెస్ట్ క్లియరెన్స్ వచ్చేదాక ఈ దీక్ష కొనసాగిస్తాం

## 2వ రోజు నిరాహారా దీక్ష

**తాండూర్ ఆగస్టు 19( ప్రజా జ్యోతి)**

నర్సాపూర్ గ్రామపంచాయతీ లోని ప్రదాన రహదారి అయిన నర్సాపూర్ చెక్ పోస్ట్ నుండి నర్సాపూర్ గ్రామాలు (13) వెళ్ళే రహదారిలో (భీమన్నవాగు) బ్రిడ్జి కృంగి పోవడంతో అక్కడ నూతన బ్రిడ్జి మంజూరు. లచ్చుగూడ వద్ద రోడ్ డ్యాం. నర్సాపూర్ ప్రధాన రహదారి నుండి బెజ్జాల వరకు ఫారెస్ట్ క్లియరెన్స్ వచ్చేదాక ఈ



దీక్షను కొనసాగించడం జరుగుతుందని తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో తుడుండెబ్బ తాండూర్ మండల అధ్యక్షులు కుర్సెంగ బాబూరావు, సోయం సురేష్, తుమ్రం జంగు, కుర్సెంగ లచ్చు,ఆత్రం మనోహర్ కుర్సెంగ సాయి కుమార్, పాల్గొనడం జరిగింది.

# తాండూర్ మండలంలోని నర్సాపూర్ గ్రామంలో భీమన్న వాగు పైన ఉన్న వంతెనను సందర్శించిన తాండూర్ బీజేపీ నాయకులు. .



**తాండూర్ ఆగస్టు 19 (ప్రజా జ్యోతి)**

నర్సాపూర్ గ్రామపంచాయతీలోని ప్రధాన రహదారి అయిన భీమన్న వాగుపై హై లెవెల్ వంతెన నిర్మించాలని భారతీయ జనతా పార్టీ మండల ప్రధానకార్యదర్శి మామిడి విఘ్నేష్ డిమాండ్ చేశారు. ఈ రహదారి గుండా గంపనపల్లి, బెజ్జాల,అబ్బాపూర్, అసల మాద, దొడ్డిగూడెం, సుక్కుగూడెం, బీర్గూడెం, గంటలగూడెం, బొగడగూడెం లచ్చుగూడెం పలు గూడెంల ప్రజలకు ప్రధాన రహదారి లేక చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు. కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధానకార్యదర్శి ఏముర్ల ప్రదీప్, ఉపాధ్యక్షులు రేవెల్లి శ్రీనివాస్, బిజెపి నాయకులు ఆయా గూడాల గ్రామస్తులు పాల్గొన్నారు.....



# హెూటల్ గ్రీన్ పార్క్ లో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ కార్యక్రమం

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా తృతీయ బహుమతి అవార్డును అందుకున్న పి సంపత్ కుమార్




**మంచిర్యాల, 19, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

ప్రపంచ ఫోటోగ్రఫీ సందర్భంగా హైదరాబాదులో మంగళవారం జరిగిన ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా మంచిర్యాలలో పబ్లిక్ రిలేషన్ అసిస్టెంట్ గా పనిచేసి పదవి విరమణ పొందిన పి సంపత్ కుమార్ కు రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ,తెలంగాణ చీఫ్ సెక్రటరీకి రామకృష్ణారావు, ఐఏఎస్, అదేవిధంగా కే శ్రీనివాస్ రెడ్డి చైర్మన్ మీడియా చైర్మన్ తెలంగాణ, శ్రీమతి ప్రియాంక, ఐఏఎస్ స్పెషల్ కమిషనర్ ఆఫ్ ఐ అండ్ పిఆర్ ల చేతులమీదుగా తృతీయ బహుమతి అవార్డును అందుకున్నారు . తెలంగాణ ప్రభుత్వం ఐ అండ్ పిఆర్ ఆధ్వర్యం లో ప్రతి ఏటా నిర్వహించే ప్రపంచ ఫోటోగ్రఫి దినోత్చవం వేడుకలలో భాగంగా నిర్వహించిన పోటీలలో తనకు అవార్డు రావడం జరిగిందని, ఇంత పెద్ద కార్యక్రమంలో ఈ అవార్డుని అందుకోవడం చాలా ఆనందదాయకంగా ఉందన్నారు . మంచిర్యాలవాసులు భావిస్తున్నారు. ఈ అవార్డు గ్రహీత పి సంపత్ కుమార్ శ్రీరాంపూర్ ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయంలో పబ్లిక్ రిలేషన్ డిపార్ట్మెంట్లో పనిచేసి ఇంతకుముందు అనేక రాష్ట్ర ,జాతీయ అవార్డుల ను పొందారు . సర్వీస్ నుంచి రిటైర్ అయిన కూడా మళ్ళీ అదేవిధంగా ఫోటోగ్రఫీ ని హాబీగా కాకుండా భాద్యతగా తీసుకుని కొనసాగుతుండటం పట్ల మంచిర్యాల జిల్లా



వాసులు, అభిమానాలు అభినందిస్తున్నారు. అలాగే సింగరేణి సంస్థ జనరల్ మేనేజర్, సంబంధిత అధికార ప్రతినిధులు, ముఖ్యులు కూడా పి సంపత్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు. నేడు జరిగిన ఈ ప్రపంచ ఫోటోగ్రఫీ కార్యక్రమము హైదరాబాదు లోని హెూటల్ గ్రీన్ పార్క్ లో దాదాపు 250 ఫోటోగ్రాఫర్ల సమక్షంలో చాలా అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమములో పాల్గొన్న ప్రతి ఫోటోగ్రాఫర్ కు శాలువా, మెమొంటో, సర్టిఫికెట్ తో పాటు నగదు బహుమతులు కూడా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అందజేశారు.

# ఘనంగా186 వ ప్రపంచ ఫోటోగ్రఫీల దినోత్సవం




**తాండూర్ ఆగస్టు 19 ప్రజా జ్యోతి**

తాండూరు మండల కేంద్రంలోని ఐబి లో ఘనంగా 186 వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం జరుపుకున్నారు తాండూర్ మండల్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసుకొని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు ఈ కార్యక్రమంలో తాండూర్ మండల్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు చంద్రశేఖర్ అధ్యక్షులు సబ్బని సమ్మన్న ప్రధాన కార్యదర్శి పుప్పాల శోభన కోశాధికారి రమేష్ ,మాజీ అధ్యక్షులు కృష్ణమూర్తి, ఎస్ కే మోయిన్, పుప్పాల సురేష్ , రంజిత్ దుర్గాప్రసాద్, షారుక్ ,వెంకటేష్ ,తదితరులు పాల్గొన్నారు.

# సుందిల్లా బ్యారేజ్ ని సందర్శించిన బిఆర్ఎస్ నాయకులు..ప్రభుత్వం పై తీవ్ర విమర్శలు

**జైపూర్: ఆగస్టు 19:(ప్రజా జ్యోతి)**

జైపూర్ మండల పరిధిలోని సుందిల్లా బ్యారేజ్‌ను చెన్నూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు సందర్శించారు. మాజీ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు బాల్క సుమన్ ఆదేశాల మేరకు నాయకులు ఈ పర్యటన చేపట్టారు.బ్యారేజ్ కూలిందని గ్లోబల్ స్థాయిలో జరుగుతున్న ప్రచారం వాస్తవం కాదని, కేవలం వట్టి ప్రచారం మాత్రమేనని నాయకులు స్పష్టం



చేశారు. గోదావరి తెలంగాణ జీవనది. 74 గేట్లను ఎత్తి పక్క రాష్ట్రాలకు నీటిని తరలించడం, సముద్రంలోకి వదిలేయడం జరుగుతుంటే, తెలంగాణ రైతులకు మాత్రం నీళ్లు ఇవ్వడం లేదని ప్రభుత్వం రైతు వ్యతిరేక ధోరణిని అవలంబిస్తోంది అని వారు విమర్శించారు.ప్రాజెక్టు సురక్షితంగానే ఉందని చూపిస్తూ ప్రభుత్వం వెంటనే గోదావరి నీటిని నిల్వ చేసి రైతులకు అందించాలని బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాజారమేష్, జైపూర్ మండల బిఆర్ఎస్ నాయకులురిక్కుల మధుకర్ రెడ్డి మేడి తిరుపతి అర్నె సమ్మయ్య సురేందర్ రెడ్డి లింగస్వామి సుజిత్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# కోల్ ఇండియా కోల్ కత్తా ప్రధాన కార్యాలయం ముందు బొగ్గు పెన్షన్ దారుల భారీ ప్రదర్శన

**మంచిర్యాల, 19, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

కోల్ ఇండియా కోల్ కత్తా ప్రధాన కార్యాలయం ముందు బొగ్గు పెన్షన్ దారుల మంగళవారం భారీ ప్రదర్శన నిర్వహించారు. .ఆల్ ఇండియా కోల్ పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోల్ మైన్స్ పెన్షన్ -1998 స్కీం ను సవరించి కరువు భత్యం తో కూడిన పెన్షన్ పెంచాలని, కాంట్రిబ్యూటరీ పోస్ట్ రిటైర్ మెడికల్ స్కీం లో మార్పులు చేసి అధికారులకు, ఉద్యోగులకు ఒకే రీతిన వైద్య సదుపాయం కల్పించాలని కోరారు . ఇతర సమస్యల పరిష్కారం కోసం 15, సెప్టెంబర్, 2025 న కోల్ కత్తా లోని కోల్ ఇండియా ప్రధాన కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టాలని ఆల్ ఇండియా కోల్ పెన్షనర్స్ అసోసియేషన్ కన్వీనర్ పి కే సింగ్ రాథోర్ జూమ్ మీటింగ్ లో అందరికి తెలిపారు .ఈ మీటింగ్ లో తెలంగాణా లోని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు దండంరాజు రాంచందర్ రావు, ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ పాల్గొని ఈ కార్యక్రమానికి మద్దతు తెలిపారు.



# పిఆర్పి కోసం అధికారుల పోరుకు తమ సంఘీభావ మద్దతు

**మంచిర్యాల, 19, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

సింగరేణిలో ఉత్పత్తి లక్ష్యాలను సాధించడంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటూ కీలకంగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న అధికారులకు పర్ఫార్మెన్స్ రిలేటెడ్ పేమెంట్ (పిఆర్పి) చెల్లించకపోవడం బాధాకరమని, సింగరేణి ఏఐటియుసి గుర్తింపు సంఘం నాయకులు డిప్యూటీ జనరల్ సెక్రటరీలు కే. వీరభద్రయ్య, ముస్కె సమ్మయ్య బ్రాంచ్ కార్యదర్శి షేక్ బాజీ సైదా లు అన్నారు . సహజంగా అధికారులు అంటే యాజమాన్యం. యాజమాన్యానికి హక్కులు, సౌకర్యాలు కల్పించడంలో సింగరేణి సంస్థతో పాటు ప్రభుత్వం కూడా ఎలాంటి లాభాలు అయినను లేదా ఎలాంటి పేమెంట్లు అయిన వెంటనే నిర్ణయం తీసుకుంటుందని అనుకుంటామన్నారు . ఎందుకంటే యాజమాన్యంలో భాగస్వాములైన అధికారులు వ్యక్తిగతంగాను, కుటుంబ పరంగాను ఆర్థికపరంగాను ఆనందంగా ఉంటేనే వారి వ్యక్తిగత పని విధానం మెరుగుపరచుకొని మనస్ఫూర్తిగా ఉత్పత్తి సాధనలో దృష్టి సారించే అవకాశం ఉంటుందన్నారు .కానీ ఈ మధ్యకాలంలో ఎలాంటి పేమెంట్లు, పే స్కేల్స్ లను వారికి ఇవ్వడంలో యాజమాన్య, ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయన్నారు . అందుకే అధికారులు వారి సమస్య పై పోరు బాట పట్టారని, అధికారులకు తిరుగుబాటు ఆలోచన వస్తే సహజంగానే సహాయ నిరాకరణ ఏర్పడుతుందని, తద్వారా నిర్దేశిత లక్ష్యాలు, బొగ్గు రవాణా , లేదా సింగరేణి ఎదుర్కొంటున్న సమస్యలు సకాలంలో సాకారానికి నోచుకోవన్నారు .ఇప్పటికే ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న సింగరేణి కంపెనీ పేపర్ల పైన లాభాలు చూపిస్తూ ముందుకు వెళుతున్న పరిస్థితులు ఉన్నాయని, ఇలాంటి పరిస్థితులలో అధికారులు ఇబ్బంది పడటం సంస్థకు నష్టమన్నారు .అధికారులు గొంతెమ్మ కోరికలు కోరడం లేదని, జీతభత్యాలలో భాగమైన పిఆర్పిని కోరితే విన్నపాన్ని మన్నించకుండా అధికారులే పోరాట రూపాలు ఎంచుకొని వేజ్ బోర్డు ఉద్యోగుల వలె ఉద్యమించటం సంస్థ డొల్లతనాన్ని తెలియజేస్తుందన్నారు

# సిర్పూర్(టి)అడవిలో మేతకు వెళ్ళిన ఆవుపై పెద్దపులి దాడి

## ఘటన స్థలానికి వెళ్లి పంచనామ నిర్వహించిన బీట్ ఆఫీసర్ సంతోష్

## మరణించిన ఆవు యజమాని బామినే రామచందర్ నష్టపరి హారం అందజేస్తామని

## అడవి జంతువులకు ఎలాంటి హాని తలపెట్ట వద్దని ఇంచార్జ్ ఎఫ్ఆర్ ఓ,ప్రవీణ్ కుమార్ అన్నారు



**సిర్పూర్ టౌన్: ఆగస్టు 19, ప్రజా జ్యోతి న్యూస్:**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండ లం లోని అడవిలో మేతకు వెళ్లిన ఆవుపై పెద్దపులి దాడి సమాచారం అందగా ఘటన స్థలానికి చేరుకొని పంచనామ నిర్వహించిన బీట్ అధికారి సంతోష్ అటవీశాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం మండల మండల కేంద్రం లోని బెస్తవాడకు చెందిన బామినే రాంచందర్ యొక్క ఆవు, మేత కోసం అటవీ ప్రాంతానికి వెళ్ళగా పెద్దపులి దాడి చేసి చంపిన ఘటన సిర్పూర్ లో చోటుచేసుకుంది వెంటనే సమాచారం అందుకున్న బీట్ ఆఫీసర్ సంతోష్, సంఘటన స్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించారు.అనంతరం ఎఫ్ఆర్ఓ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ!పెద్దపులి దాడిలో మృతి చెందిన ఆవు యజమాని భామనే రామచందర్ నష్ట పరిహా రం అందిస్తామని అన్నా రు.పెద్దపులి లేదా ఏ ఇతర అడవి జంతువు దాడిలో అయినా పశువులు మర ణించినట్లయితే నష్టపరి హారం అందజేస్తామని, అడవి జంతువులకు ఎలాంటి హాని తలపెట్ట వద్దని ఇంచార్జ్ ఎఫ్ఆర్వో ప్రవీణ్ కుమార్ తెలిపారు.

# వారసంత కోసం స్థలం కేటాయించాలి.

**జన్నారం,ఆగస్టు19(ప్రజాజ్యోతి)**

జన్నారం మండలంలోని పొనకల్ గ్రామంలో జరుగుతున్న వారసంత ప్రధాన రహదారికి ఇరువైపులా ఉండడం వలన వాహన రాకపోకలకు మరియు సంతకు వచ్చే వారు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కావున వారసంత కోసం మరొక చోట స్థలం కేటాయించాలని జన్నారం మండల అభివృద్ధి కమిటీ కన్వీనర్ శ్రీరాముల కొండయ్య కోరారు. వీక్లీ బజార్ ద్వారా సంవత్సరానికి లక్షల కొలది ఆదాయం వచ్చినప్పటికీ ప్రజలకు ఎలాంటి సౌకర్యాలు కల్పించడం లేదని, డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేకపోవడం వలన వర్షం పడినప్పుడు రోడ్డుపైననే వరద నీరు ప్రవహించడం వలన వాహనదారులు ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. కావున ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ప్రధాన రహదారి ఇరువైపులా జరిగే వారసంతను మరొక చోట స్థలం కేటాయించి అక్కడికి మార్చాలని జిల్లా కలెక్టర్ మరియు సంబంధిత అధికారులు దీనిపై దృష్టి సారించాలని కోరారు.

# కగార్ ఆపరేషన్ నిలిపివేయాలి... శాంతి చర్చలు కొనసాగించాలి

## అదివాసి హక్కుల పోరాట సంఘీభావవేదిక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా

**మంచిర్యాల, 19, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

కగార్ ఆపరేషన్ నిలిపివేయాలి...శాంతి చర్చలు కొనసాగించాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అదివాసి హక్కుల పోరాట సంఘీభావవేదిక డిమాండ్ చేశారు .ఈ డిమాండ్ తో ఆదివాసీ హక్కుల-కార్పొరేటికరణ కగార్ హత్యాకాండ-కాల్పుల విరమణ అంశం పై ఈ నెల వరంగల్ లో 24న అంబేద్కర్ భవన్ లో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని, సభకు సంబందించిన వాల్ పోస్టర్స్ ను, కరపత్రాలను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా-ఆదివాసీ హక్కుల పోరాట శాఘీభావవేదిక ఆధ్వర్యంలో, మంచిర్యాల జిల్లాకేంద్రం లోని సిపిఐ(ఎంఎల్) న్యూడెమాక్రసి కార్యాలయంలో ఆవిష్కరించారు . ఈ ర్యక్రమం లో పాల్గొన్న వ్యక్తలు మాట్లాడుతూ, కాఘర్ ఆపరేషన్ కు వ్యతిరేకంగా జరుగు భాహిరంగ సభలో ప్రజలు అధికశంఖ్యలోపాల్గొని విజయవంతం చేయాలన్నారు .ఈ కార్యక్రమం లో న్యూడెమాక్రసిజిల్లా కార్యదర్శి



లాల్ కుమార్, మాస్ లైన్ జిల్లా కార్యదర్శి జాలి దేవరాజు, ఐఫ్టియు జిల్లా అధ్యక్షులు టి. శ్రీనివాస్.ఐ ఫ్ టి యుకార్యదర్శి, బ్రహ్మానందం, పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్, తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు గంట సత్యం, పౌరహక్కుల సంఘం నాయకులు సారయ్య, తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా కార్యదర్శి జైపాల్ సింగ్, అసంఘటి తకార్మికసంఘం రాష్ట్ర నాయకులు బంటు శ్రీవాస్, అరునోదయ నాయకులు జ్యోతి, రైతు సంఘం నాయకులు ముడిమడుగుల మల్లన్న, చంద్రయ్య, పోషన్న, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు.

**జన్నారం,ఆగస్టు19(ప్రజాజ్యోతి)**

మండల ఫోటో మరియు వీడియో గ్రాఫర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జన్నారం మండల కేంద్రంలోని పిఆర్టియు భవనంలో మంగళవారం రోజున 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు రామన్న మాట్లాడుతూ పుట్టుక నుండి చావు వరకు ఫోటో ప్రాముఖ్యత సమాజంలో ఎంతో ఉందన్నారు. ఫోటో వృత్తిలో ఉన్న యజమానులను సంక్షేమ పథకాలు అందించి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. మేము ప్రవేశపెట్టిన కుటుంబ భరోసా స్కీం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఏ ఫోటోగ్రాఫర్ చనిపోయిన, అసోసియేషన్లో ఉన్న వ్యక్తి నుండి 10 రూపాయలు జమ చేసి లక్ష 70 వేల వరకు బాధిత కుటుంబ



సభ్యులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు.కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన వినాయక్ కలర్ ల్యాబ్ యజమాని కొండ ప్రవీణ్ ను సన్మానించారు. అనంతరం ఫోటోగ్రఫీ యూనియన్ మండల అధ్యక్షుడు దుమల్ల ప్రశాంత్ ఫోటోగ్రాఫర్లకు ఐడి కార్డ్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి, కోశాధికారి శ్రీనివాస్, కుటుంబ భరోసా ఇంచార్జ్ తిరుపతి, మండల గౌరవ అధ్యక్షులు కస్తూరి ప్రభాకర్, రాజమౌళి, ప్రధాన కార్యదర్శి ఉపారపు శేఖర్, కోశాధికారి తోట చంద్రశేఖర్ మండల ఫోటో మరియు వీడియో గ్రాఫర్స్ పాల్గొన్నారు.

# మెకానిక్ లు తప్పనిసరిగా బీమా చేయించుకోవాలి.

**జన్నారం,ఆగస్టు19(ప్రజాజ్యోతి)**

ప్రతి ఒక్క మెకానిక్ తప్పనిసరిగా ఇన్సూరెన్స్ చేయించుకోవాలని జి.ఎస్ కాల్ టాక్స్ ఆయిల్ మేనేజర్ వినయ్ అన్నారు. మండల టూ వీలర్ మెకానిక్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం మండల కేంద్రంలోని జ్యోతి జ్యోతి గార్డెన్లో సమావేశం నిర్వహించారు. మెకానిక్ యూనియన్ అధ్యక్షుడు బాలిన మధు ఆధ్వర్యంలో మెకానిక్లందరికి ఇన్సూరెన్స్ చేయించారు. ఈ సందర్భంగా మేనేజర్ వినయ్ మాట్లాడుతూ మెకానికులకు ఎటువంటి ఆపద వచ్చిన తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు చాంద్, ప్రచార కార్యదర్శి ఇమ్రాన్ ,రంజిత్, జావిద్,రాము,నరేష పాల్గొన్నారు



# మిత్రుని కుటుంబానికి అర్థిక సహాయం.

**దండేపల్లి, ప్రజాజ్యోతి :**

మండలంని నెల్కి వెంకటాపూర్ గ్రామానికి చెందిన బోడకుంటి శివ శంకర్ అనారోగ్యంతో మృతి చెందగా అతనితో 2005బి06 లో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు రూ.34 వేలను మృతుని భార్య సువర్ణకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



# విద్యార్థులతో కలిసి ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు..



మందమర్రి , ఆగష్టు 19(ప్రజాజ్యోతి):

పట్టణంలో ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో అధ్యక్షులు పసుల వెంకటస్వామి జెండా ఎగరవేశారు. అనంతరం అసోసియేషన్ సభ్యుల నడుమ పట్టణంలోని మనోవికాస్ పాఠశాల విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య రవి, సోమ బాలాజీ, కల్లాటి రాజు, జయశంకర్, వడ్లకొండ కనకయ్య, బద్రి సతీష్, నక్క తిరుపతి, సత్యనారాయణ, జాడి ముకుందం, వలస మణిరాజ్, నక్క పవన్, లక్కి రెడ్డి అనిధర్ రెడ్డి, సుజిత్ రాయబారపు, తాళ్లపల్లి రమేష్, పసుల రవి, పగిడి రాజలింగు, కందుకూరి శ్రీకాంత్, బన్నీ శివ, కమర గణేష్, విక్టరీ అశోక్, కమెర మహేందర్, మేడి అభిలాష్, రవి ప్రసాద్, హరి, భారత్, వరుణ్ పాల్గొన్నారు.

# బెల్లంపల్లి లో 3వ ట్రాక్ లైన్ లోకో ట్రయల్ రన్ ను పరిశీలించిన

బెల్లంపల్లి ఆగస్టు 19, (ప్రజాజ్యోతి

ు-దక్షిణ మధ్య రైల్వే ఎలక్ట్రికల్ చీప్ ఇంజనీర్ బ్రిజ్ మోహన్ మీనా.మంచిర్యాల జిల్లా బల్లారా - బెల్లంపల్లి సెక్షన్ల మధ్య నూతనంగా నిర్మించిన 3 వ రైల్వే లైన్ పై ఎలక్రికల్ లోకో ట్రయల్ రన్ ను మంగళవారం నిర్వహించారు. ఈ ట్రయల్ రన్ ను దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ ఎలక్ట్రికల్ చీఫ్ ఇంజనీర్ బ్రజ్ మోహన్ మీనా పరిశీలించారు.బెల్లంపల్లి నుంచి రేచిని ల మధ్య 10 కిలో మీటర్ల మేర ట్రాక్ లైన్,విద్యుదీకరణ పనులు పూర్తయిందున లోకో ట్రయల్ రన్ నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. ఈనెల 25 న సీ ఆర్ ఎస్ పరిశీలన తర్వాత 3 వ ట్రాక్




లైన్ మీదుగా రైళ్ల రాకపోకలు జరుగుతాయన్నారుఅంతకు ముందు ఈయన బెల్లంపల్లి రైల్వే స్టేషన్ లో రైల్వే లోకో పైలట్ ల క్నులాబి ని పరిశీలించి గాడ్స్ సెక్షన్ విస్తరణ పై ఆరా తీ షారు, మూడవ లైన్ ఇంజనీరింగ్ అధికారి కార్యాలయాన్ని పరిశీలించారు. కార్యక్రమం లోరైల్వే సీ ఈ డీ ఈ నందీశ్వర రావు, ఈ సీ ఎలక్ట్రికల్ సీ హెచ్ ఎస్ రెడ్డి తదితరులుపాల్గొన్నారు.

# కీలక ఖనిజాల అన్వేషణలో సింగరేణి "బంగారు" అడుగు

**వేలంలో కర్ణాటక దేవదుర్గ్ లోని బంగారం, రాగి గనుల అన్వేషణ లైసెన్స్ దక్కించుకున్న సింగరేణి**

**రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లుల అభినందనలు**

**సింగరేణి చరిత్రలో తొలిసారిగా కీలక ఖనిజ రంగంలోకి ప్రవేశం**

**భవిష్యత్ లో మైనింగ్ చేసే సమయంలో 37.75 శాతం రాయల్టీ పొందనున్న సంస్థ**

**సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్**

మంచిర్యాల, 19, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):

సింగరేణి సంస్థ కీలక ఖనిజరంగంలోకి ప్రవేశించాలన్న రాష్ట్ర ప్రభుత్వ సంకల్పం కార్యరూపం దాల్చింది. కర్ణాటకలోని దేవ దుర్గ్ లోని బంగారం, రాగి గనుల అన్వేషణ లైసెన్స్ కోసం కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని గనుల మంత్రిత్వ శాఖ నిర్వహించిన ఆన్లైన్ వేలంలో 37.75 శాతం రాయల్టీ ని కోట్ చేయడం ద్వారా సింగరేణి ఎల్-1 బీడ్ లో నిలిచినట్లు సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ మంగళవారం తెలిపారు. తద్వారా కీలక ఖనిజాన్వేషణలో సింగరేణి శుభారంభం చేసినట్లు అయిందని, సింగరేణిని ఇతర రంగాల్లోకి విస్తరించాలన్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా చేస్తున్న ప్రయత్నంలో తొలి విజయాన్ని సాధించామని, రానున్న ఐదేళ్లలో ఈ గనుల్లో అన్వేషణను పూర్తి చేస్తామన్నారు.

**త్వరలోనే కర్ణాటకలో సింగరేణి అన్వేషణ....**

కర్ణాటక దేవదుర్గ్ లోని బంగారం, రాగి నిక్షేపాలు ఉన్న ఈ ప్రాంతంలో సింగరేణి అన్వేషణ విభాగం ఆధ్వర్యంలో త్వరలో పరిశోధన చేయనుంది. వివిధ రకాల అన్వేషణల అనంతరం తుది ఫలితాలను కేంద్ర ప్రభుత్వానికి నివేదిక రూపంలో సమర్పించాల్సి ఉంటుంది. అనంతరం కేంద్రం ఈ గనులను మైనింగ్ కోసం వేలంలో వేస్తుంది. ఆ గనులను సింగరేణి లేదా ఇతర సంస్థలు దక్కించుకోవడానికి అవకాశం ఉంటుంది. ఈ గనులను మైనింగ్ కోసం దక్కించుకున్న సంస్థలు రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లించాల్సిన రాయల్టీలో 37.75 శాతాన్ని ఆ గని జీవిత కాలం పాటు సింగరేణికి చెల్లించాల్సి ఉంటుంది. ఈ అన్వేషణ కోసం సుమారు 90 కోట్ల రూపాయలు వ్యయం అవుతుండగా.. అందులో రూ.20 కోట్లను కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ గా చెల్లిస్తుంది.

రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి అభినందనలు.......

బొగ్గు మైనింగ్ లో 136 ఏళ్ల సుదీర్ఘ అనుభవం ఉన్న సింగరేణి సంస్థ తొలిసారిగా బంగారం, రాగి గనుల అన్వేషణ లైసెన్సు వేలం ద్వారా దక్కించుకోవడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఏ రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు తమ హర్షం ప్రకటించారు. సింగరేణి సంస్థ తనకున్న అపారమైన అన్వేషణ అనుభవం, బొగ్గు తవ్వకం అనుభవంతో కీలక ఖనిజాల అన్వేషణలోనూ దేశంలో ఒక అగ్రగామి సంస్థగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో సింగరేణి అంతర్జాతీయ సంస్థగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ కు , ఉద్యోగులందరికీ అభినందనలు తెలియజేశారు.

**మూడు గనుల వేలంలో పాల్గొన్న సింగరేణి...**

కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది మార్చి 13వ తేదీన మొత్తం 13 కీలక ఖనిజాల అన్వేషణ లైసెన్స్ ల కోసం వేలం ప్రక్రియను ప్రారంభించింది. ఇందులో సింగరేణి సంస్థ పాలుపంచుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం సూచించింది. ఈ నేపథ్యంలో అన్వేషణకు అనువైన బ్లాక్లపై సింగరేణి నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేసి అధ్యయనం చేయడం జరిగింది. అనంతరం మధ్య ప్రదేశ్ లోని పదార్ లోని ప్లాటినమ్ గ్రూప్ ఎలిమెంట్స్ బ్లాక్, ఆంధ్రప్రదేశ్ లోని చంద్రగిరి వద్ద ఉన్న ఒంటిల్లులోని రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ బ్లాక్, కర్ణాటకలోని బంగారం, రాగి బ్లాక్లు తమకు అనువైనవని గుర్తించడం జరిగింది. వీటి కోసం ఈ నెల 13, 14, 19 తేదీల్లో కేంద్ర ప్రభుత్వం ఆన్లైన్ వేలం నిర్వహించింది. ఇందులో ఈ నెల 19వ తేదీన జరిగిన వేలంలో కర్ణాటకలోని దేవదుర్గ్లోని బంగారం, రాగి బ్లాక్ల అన్వేషణ లైసెన్సు సింగరేణి దక్కించుకోవడం విశేషం.

# డబ్బులు తీసుకునట్లు నిరూపిస్తే అధ్యక్ష పదవికి కాంగ్రెస్ పార్టీనుంచి రాజీనామా చేస్తా?

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుర్నూలే నారాయణ.

వాంకిడి,అగస్ట్ 19(ప్రజాజ్యోతి )

కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలోని డబ్బులు తీసుకునట్లు నిరూపిస్తే మండల అధ్యక్ష పదవి రాజీనామా రాజకీయ సన్యాసం చేస్తానని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు న్నారు మంగళవారంవాంకిడి మండల కేంద్రం లోనీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ వాంకిడి మండల అధ్యక్షులు నారాయణ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా మండల అధ్యక్షులు నారాయణ మాట్లాడుతు ఇందిరమ్మ ఇండ్ల పంపిణి డబ్బులు తీసుకొని ఇండ్ల ఇవ్వడం అనేది సరికాదు ఇది పూర్తిగా అవస్తవం ఇండ్ల పంపిణి లో పంచాయతీ కార్యదర్శి స్పెషల్ ఆఫీసర్ ల ముఖ్య పాత్రలు ఉంటాయి అని అన్నారు,కొంత మంది బీజేపీ నాయకులు రాజకీయం లబ్ధికోసం పూర్తిగా అవసస్త్వం మాట్లాడుతున్నారు అని అన్నారు గత పది సంవత్సరాలుగా కేంద్రం ప్రభుత్వం రాష్ట్ర ఒక్క పేద వారి ఒక్క ఇళ్ళు కూడా ఇవ్వలేదు అని వారు పేర్కొన్నారు బిజెపి నాయకుడు ఎలాగతి సుచిత్ రాష్ట్ర నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముట్టడికి పిలుపునిచ్చిన ఇప్పటివరకు రాలేదు. పిలుపునిచ్చి ఎక్కడ దాక్కున్నాడు తనకు ఇష్టం వచ్చిన రీతిలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై ఇందిరమ్మ కమిటీ సభ్యులపై ఇందిరమ్మ ఇండ్లు ఎంపికలో అవకతవకలు జరిగాయని ఇందిరమ్మ కమిటీ సభ్యులు డబ్బులు తీసుకొని ఎంపిక చేశారని ఆరోపణలు చెయ్యటం సరికాదు. లబ్ధిదారులతో మేము మీరు ఎక్కడకు చర్చకు రమ్మంటారో అక్కడికి రావటానికి మేము సిద్ధం ఉన్నాము లేని పక్షాన మళ్లీ ఇలాంటి నిజం లేని ఆరోపణలు చేయడం సరికాదు మళ్లీ ఇలాంటి అవస్థ వాళ్లని కాంగ్రెస్ కార్యకర్తలపై ఆరోపణలు చేస్తా అంటే ఖబర్దార్ బిజెపి నాయకులారా... అంటూ పేర్కొన్నారు ఈ కార్యక్రమం గుర్నూలే మెంగజీ, సేవ దళ్ జిల్లా అధ్యక్షులు, మండోకర్ అనిల్ టౌన్ అధ్యక్షులు,మాజీ ఉప సర్పంచ్ పేంటు. బెండరే కృష్ణజీ బీసీ సెల్ మండల అధ్యక్షులు,వాడై పండు, బెండరా గ్రామ అధ్యక్షులు, రమేష్ మండల ప్రచార కార్యదర్శి.ధర్మాజీ. మోతిరం. సంజీవ్. మల్లయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కేకే 5 గని పై సమీక్ష సమావేశం..



**మందమర్రి , ఆగష్టు 19 ( ప్రజాజ్యోతి):**

ఏరియాలోని కేకే 5 గనితో పాటుగా జిఎం కార్యాలయంలో మంగళవారం వివిధ విభాగాల సింగరేణి అధికారులు సమీక్ష సమావేశం నిర్వహించారు. కమిటీ చైర్మన్ ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ ఆర్.విజయ ప్రసాద్, ఆర్.వి.ఎస్.కే ప్రసాద్, పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్, కె. కిరణ్ కుమార్ అధ్యక్షతన సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ సింగరేణి సంస్థ సి అండ్ ఎం.డీ ఎన్.బలరాం ఆదేశాల మేరకు సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాలలో మల్టీ డిపార్టు మెంటల్ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కంపెనీ ఉత్పత్తి ఉత్పాదకత లక్ష్యాలను సాధించిన విషయాలను, ఉపరితల గనిలు, భూగర్భ గనులలో యంత్రాల వినియోగం సంస్థ అధ్వర్యంలో జరుగుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు, ఆర్థిక వ్యవహారాల పై చర్చించారు. కంపెనీ భవిష్యత్తు ప్రణాళికలు, కంపెనీ ఎదుర్కుంటున్న పోటీ, లక్ష్యాలను సాధించడానికి చేయాల్సిన పనుల పై అధికారులు వివరించారు. సూచించిన సలహాలు సూచనలు పాటించడం వల్ల ఉత్పత్తి ఉత్పాదకత పెరుగుతుందని అందరూ నిబద్ధతతో తమకు కేటాయించిన పనులను చేయడం ద్వారా అనుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చని అన్నారు.

# అవినీతిపై విచారణ జరిపించాలి

**అవినీతి డబ్బులను రికవరీ చేయాలి**

**డివైఎఫ్ఐ, కెవిపిఎస్ సంఘాల వినతి**

**ఆసిఫాబాద్,ఆగస్టు 19 (ప్రజాజ్యోతి)**

కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా వాటర్ షెడ్ పథకంలో దాదాపుగా పది లక్షల రూ.. మేర ఒక గ్రామ పంచాయతీలోని అవినీతి జరిగినట్టు ఆరోపణలున్న నేపథ్యంలో డివైఎఫ్ఐ, కెవిపిఎస్ సంఘాల ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) దీపక్ తివారికి వినతి సమర్పించారు. వారు మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా కోట్లల్లో అవినీతి జరిగి ఉంటుందని, ఆరోపణలు అవినీతిలో పని చేస్తున్న కొంతమంది ఏపీయం, సీసీల భాగస్వామ్యం ఉందని, ఇప్పుడు ఆ ఆక్రమల్లో పాత్ర ఉన్న ఏపియం, సీసీలను వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా జరిగిన అవినీతి సొమ్మున రికవరీ చేయకుండా డిఆర్ డివొ వారికి వత్తాసు పలుకుతూ సస్పెండ్ అయిన వారికి మళ్లీ పోస్టింగ్ ఇచ్చారు, ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగపరచిన వారికి ఎలా పోస్టింగులు ఇస్తారని అవినీతికి పాల్పడిన వారి దగ్గర నుంచి డబ్బులు రికవరీ చేయాలని మళ్లీ అవినీతికి పాల్పడిన వారికి పోస్టింగ్లు ఇచ్చిన డిఆర్డివొ పై చర్యలు తీసుకోవాలని, వాటర్ షెడ్ పథకంలో జరిగిన అవినీతిపై సమగ్ర విచారణ జరిపించాలని, ఆ డబ్బులను రికవరీ చేయాలని డివైఎఫ్ఐ కెవిపిఎస్ సంఘాల ఈ సందర్భంగా వినతిపత్రాన్ని ఇచ్చినట్లు పేర్కొన్నారు. వారు స్పందిస్తూ దీనిపైన పూర్తి విచారణ జరిపిస్తామని, డబ్బులని రికవరీ కూడా చేయిస్తామని కొంతమేరకు ఏపియంల వద్ద నుంచి రికవరీ చేసినట్లు తెలియజేశారని సంఘాల నాయకులు తెలిపారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టీకా నంద్, కార్తీక్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దినకర్, జిల్లా నాయకులు మల్లేష్. తదితరులున్నారు.



# పాలగోరి ప్రాంతాన్ని సందర్శించిన మండలాధికారులు.



**జన్నారం,ఆగస్టు19(ప్రజాజ్యోతి)**

కవ్వాల్ రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలో గల పాలగోరి ప్రాంతాన్ని మంగళవారం మధ్యాహ్నం మండల అధికారులు సందర్శించారు. ఆదివాసీలు అక్రమంగా పాలగోరి ప్రాంతంలో ఉన్న అటవీ స్థలంలో గత కొన్ని రోజుల క్రితం గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నారని సమాచారం మేరకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆ ప్రాంతాన్ని సందర్శించి ఆదివాసీలతో కౌన్సిలింగ్ నిర్వహించారు. అనుమతులు లేకుండా అడవిలో గుడిసెలు వేసుకొని నివాసం ఉండడం చట్టరీత్య నేరమవుతుందని, సమస్యను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించుకుంటే మంచిదని ఎమ్మార్వో రాజ మనోహర్ రెడ్డి, ఎంపీడీవో ఉమర్ షరీఫ్ లు అన్నారు. వారి వెంట ఇంధనపెల్లి రేంజ్ ఆఫీసర్ శ్రీధర్ చారి, డిప్యూటీ తాసిల్దార్ రామ్మోహన్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ భానుచందర్ మరియు అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

# ముకికాలువ శుభ్రతకు కార్మికుల కరువు!





**మంచిర్యాల రూరల్ ఆగష్టు19(ప్రజాజ్యోతి )**

మంచిర్యాల జిల్లా ఫారెస్ట్ రేంజ్ అధికారి కార్యాలయం అనుకొని ఉన్న మురికి కాలువ చెత్తాచెదారాలతో నిండి ఉంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో వర్షపు నీరు, మురికి కాలువ పూడిక కార్పొరేషన్ అధికారులు శుభ్రం చేయించకపోవడంతో వర్షపు నీరు రహదారిపై ప్రవహిస్తూ వాహనదారులకు సమస్యగా మారింది. కార్పొరేషన్ కార్యాలయంలో శానిటేషన్ విభాగంలో వందల సంఖ్యలో కార్మికులు విధులు నిర్వర్తిస్తున్న వారిని సమన్వయ పరచడంలో అధికారులు విఫలమవుతున్నారని సంకేతానికి కాలువ పూడిక శుభ్రం చేయకపోవడమే నిదర్శనం. ఇప్పటికైనా కార్పొరేషన్ కమిషనర్ స్పందించి కాలువ పూడిక తీయించాలని వాహనదారులు కోరుతున్నారు.

# అక్రమ అరెస్ట్ లకు భయపడం.... బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి ఏల గతి సుచిత్



**వాంకిడి,ఆగస్టు 19(ప్రజాజ్యోతి )**

కొమురం భీం జిల్లా వాంకిడి మండల కేంద్రంలో మంగళవారం రోజు ఉదయం 8 గంటల ప్రాంతంలో పోలీసులు బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి ఏలగతి సుచిత్ మరియు బిజెపి నాయకులను అక్రమంగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు, ఈ సందర్బంగా సుచిత్ మాట్లాడు తూ భారతీయ జనతా పార్టీ వాంకిడి శాఖ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్లల్లో జరిగిన అవకతవగల గురించి కాంగ్రెస్ కార్యాలయం ముట్టడి కార్యక్రమం ఉండడంతో ప్రభుత్వం వాళ్ళ చేతిలో ఉందని అనర్హులకు ఇల్లు ఇచ్చి పేద ప్రజలకు అన్యాయం చేసారు అని,కాంగ్రెస్ ప్రభుత్వా%శీ% ఉందని కాంగ్రస్ నాయకులకు పోలీసులు వత్తాసు పలుకుతున్నారు...అని అన్నారు.. పోలీస్ స్టేషన్ కు తరలించిన వారిలో మండోకర్ వికాస్, దుర్గం అక్షయ్, గణేష్, అవినాష్ తదితరులు ఉన్నారు....

# జింకను కాపాడిన యువకుడు కిర్మరే తరుణ్

## అభినందించిన ఇంచార్జి ఎఫ్ఆర్ఓ ప్రవీణ్ కుమార్

**సిర్పూర్ టౌన్: ఆగస్టు 19,జ్యోతి న్యూస్ః**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాసిర్పూర్(టి) మండ లం హస్కుల్లి గ్రామ సమీ పంలో అడవిలో జింకను కుక్కల గుంపు తరుము తుండగా ఆ జింక గాయా లతో కుక్కల సమూహం తో హుడకుల్లి గ్రామ సమీపంలో చేరుకోగా చూసిన గ్రామ యువకుడుకిర్మారే తరుణ్ వెంటనే అప్రమత్తమై కుక్కల సమూహాన్ని ధర్మారంతో కుక్కలు పారిపోగా గాయాల బారిన పడిన జింకను కాపాడి అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు.అప్రమత్తమైన అధికారులు ఘటన స్థలానికి చేరుకొని జింకకు ప్రథమ చికిత్స చేసి అడవిలో వదిలేశారు.జింక ను కాపాడిన యువకుడిని ఇంచార్జ్ ఎఫ్ఆర్వో ప్రవీణ్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.



# సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ సహాయ సహకారాలు ఎంతైనా అవసరం



**ఆసిఫాబాద్, ఆగస్టు 19 (ప్రజాజ్యోతి)**

కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని పలు సమస్యల పరిష్కారం విషయంలో పోలీస్ శాఖ తరపున సహాయ సహకారాలు ఎంతైనా అవసరమని జాతీయ మానవ హక్కుల కమిటీకి పోలీస్ శాఖ తరపున సహాయ సహకారాలు అందించాలని, మంగళవారం జిల్లా ఎస్పీ కాంతిలాల్ సుభాష్ పాటిల్ ని ఆయన చాంబర్లో మర్యాదపూర్వకంగా తమ జిల్లా కమిటీ సభ్యులతో కలిసి పలు సమస్యలపై చర్చించిన జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా చైర్మన్ రాథోడ్ రమేష్. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎచ్‌ఆర్సీ జిల్లా వైస్ చైర్మన్ గుర్నులే శంకర్, అసిఫాబాద్ మండల చైర్మన్ రాజశేఖర్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ పురుషోత్తం తదితరులు ఉన్నారు.

# ప్రీ ప్రైమరీ టీచర్ ల దరఖాస్తుల స్వీకరణ.

**లక్షెట్టిపేట, ఆగస్టు 19(ప్రజాజ్యోతి ) :**

మండలంలోని పిఎస్ బోయవాడ, క్లబ్ రోడ్డ్, ముల్కలగూడ, యుపిఎస్ కొత్త కొమ్ముగూడెం, బలరావ్ పేట, జెండా వెంకటాపూర్ పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ బోధించుటకు టీచర్స్, విద్యార్థుల సంరక్షణకు ఆయాలను నియమించడానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి శైలజ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగిన వ్యక్తులు సంబంధిత పాఠశాల హెడ్మాస్టర్ కు ఈ నెల 21 లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రీ ప్రైమరీ టీచర్ కు అర్హత ఇంటర్మీడియట్, ఆయాకు ఏడవ తరగతి అర్హత కలిగి ఉండాలన్నారు. దరఖాస్తు చేసుకునే వారు ఆ పాఠశాల యొక్క ఆవాసంకు సంబంధించిన వారై ఉండాలని, పూర్తి వివరాలకు మండల విద్యాధికారి కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

# ఆర్టీసీ డ్రైవర్ పై దాడిచేసిన వ్యక్తిపై కేసు నమోదు.

**లక్షెట్టిపేట ఆగస్టు 19(ప్రజాజ్యోతి):**

పట్టణంలోని ఉత్కూర్ చౌరస్తా వద్ద మంగళవారం ఉట్నూర్ డిపోలో ఆర్టీసీ కాంట్రాక్ట్ డ్రైవరుగా పనిచేస్తున్న సిరామి విజయేందర్ పై దాడి చేసిన లక్షెట్టిపేటకు చెందిన దూడ శంకర్ పై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. నిందితుడు మంగళవారం మధ్యాహ్నం తన బైకుపై వచ్చి ఆర్టీసీ డ్రైవర్ ను బస్సు ఆపి డ్రైవర్ ను నాబైకును ఢీకొట్టావని నోటికి వచ్చిన బూతులు తిడుతూ చేతులతో కొట్టడం జరిగిందన్నారు. ఇట్టి విషయమై ఆర్టీసీ డ్రైవర్ విజయేందర్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా నిషా లెనిన్ నియామకం.



**లక్షెట్టిపేట, ఆగస్టు19(ప్రజాజ్యోతి):**

పట్టణానికి చెందిన పాలె నిషా లెనిన్ ను తెలంగాణ జాగృతి యువజన సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా జాగృతి వ్యవస్థాపకురాలు, ఎమ్మెల్సీ కవిత నియమించారు. ఈ నెల 14 న హైదరాబాద్ లోని బంజారాహిల్స్ లో జాగృతి కార్యాలయంలో పలు విభాగాల్లో నూతన కమిటీలను నియమించారు. ఉద్యమ నేపథ్యం ఉన్నటువంటి కుటుంబం నుంచి వచ్చిన నిషా లెనిన్ ను ఉపాధ్యక్షురాలి పదవీ వరించింది. ఎమ్మెల్సీ కవిత నాయకత్వంలో జాగృతి బలోపేతానికి కృషి చేస్తానని, పదవికి న్యాయం చేస్తానని నిషా లెనిన్ తెలిపారు. నిషా లెనిన్ కు పదవి రావడం పట్ల ఆమె సన్నిహితులు, శ్రేయోభిలాషులు శుభాకాంక్షలు తెలిపారు.

# ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు.

## ౨జిల్లా వ్యవసాయాధికారి ఛత్రునాయక్.

లక్షెట్టిపేట, ఆగస్టు19(ప్రజాజ్యోతి): ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లాలోని రైతాంగానికి సరిపడేంతగా ఎరువులు అందుబాటులో ఉన్నాయని జిల్లా వ్యవసాయాధికారి ఛత్రు నాయక్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని పలు ఫర్టిలైజర్ దుకాణాలలో సహాయ వ్యవసాయ సంచాలకులు గోపి, మండల వ్యవసాయాధికారి శ్రీకాంత్ తో కలిసి తనిఖీలు నిర్వహించారు. సరిపడినంత యూరియా రైతులకు అందుబాటులో ఉంచామని, ఎవరైనా డీలర్స్ ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మరొకసారి గుర్తు చేశారు. డీలర్స్ విధిగా స్టాక్ బోర్డు ను అప్డేట్ చేయాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు. రైతులు అవసరం మేరకు మాత్రమే ఎరువులు తీసుకోవాలని, పంట కాలానికి అవసరమైన ఎరువులు ఒకేసారి తీసుకోవడం వలన మిగతా రైతులకు ఇబ్బంది కలుగుతుందని వివరించారు. అంతేకాకుండా ఎరువులు మోతాదుకు మించి వాడితే చీడపీడలు వచ్చే ప్రమాదం ఉంటుందన్నారు. ఇప్పటికే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం జెండా వెంకటాపూర్, ఇటిక్యాల, గుల్లకోట ల ద్వారా 300 టన్నుల యూరియాను రైతులకు పంపిణీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఆర్. శ్రీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.




# క్రూరమైన జంతువులను, ఆదిమానవుడు వంటరిగా అడవిలో ఉన్నపుడు తన ఉనికిని మరొకరికి చెప్పేదే: డప్పు

**ఆసిఫాబాద్, ఆగస్టు 19 (ప్రజాజ్యోతి)**

డప్పు కొట్టే మాదిగ మహారాజులు రోజురోజుకు ఎనకటి పెద్దల తరం తోనే ఆగిపోయి. అంతరించి పోతుంటే మనసు బరువెక్కి, గుండె తరుక్కు పోతుంది. చంకన డప్పేసుకుని వీధిన వచ్చి పలకరించి నేనున్నా.. అనే రూపాలు.. ఆ సిర్రా,సిట్టికెన్న వేళ్ళు ఏమై పోతున్నాయి. ఎక్కడ పోతున్నాయి. నేటి తరంలో అది ఊసే లేకుండా పోవడానికి కారణం ఏంటని అంటే ఒక్కటే చులకనా భావము అనేదే తెలుస్తుంది. అందుకని ఎనకటి తరాల వరకే ఇది అంకితం అవుతుంది. ప్రోత్సాహం,ప్రోత్సాహకాలు సినిమా ఇండస్ట్రీల లెక్కనా పథకాలు లేకపోవడం వలనే.. అంతగా ప్రాధాన్యత కష్టపడిన దానికి ఫలితం అంతగా లేకపోవడంతోనే ఇతర అనేక సమస్యల వలయాలతోనే నేటి తరానికి ఎనకటివన్ని కంటికి చూద్దామన్నా కానరాకుండా అంతరించి దూరం అవుతుంటే..దేవనా దేవతలు,డప్పులు కన్నీటి పర్యంతం అవుతునాయి.వీధిన వచ్చి కూర్చేనే మాదిగ మహారాజులు చూడటానికి కరువై పోతున్నారు. అడవిలో తన ఉనికిని మరొకరికి తెలియజేయడానికి, క్రూరమైన జంతువులను వేటాడదలుచుకున్న జంతువులను వణికించడానికి, భయ పెట్టడానికి కాని, అందరు ఒకచోట చేరడానికి సంకేతంగా ప్రమాద హెచ్చరిక తెలుప చేయడానికి ఈ డప్పునే ఉపయోగిస్తారు.ఇప్పుడు ఏవిపడితే అవి ఎక్కడ పడితే అక్కడ అందరూ వచ్చిరాని వారందరూ అనేక రకాలుగా ఉన్న రకరకాల డోళ్లను వాయించగలుగుతున్నారు. “నేర్వానిదే వాయించలేనిదె డప్పు ఒక్కటే”ఇది నేర్చుకుంటే గాని వాయించ రాని డప్పు. పూర్వంలో ఏ శుభకార్యం అయిన ఇది మాదిగలు అద్భుతమైన మేధాశక్తితో డప్పు వాయించేవారు.రూపాయి,పదిరూ.చంకన డప్పు వాయిస్తూ.. నుదిటితో ఆ రూ.బిల్లలను కైవాసం చేసుకుని అద్భుతాన్ని చేసే వారు. చూపించే వారు. అలరించే వారు. డప్పు అనేది ఒక రమైన సంగీత వాద్యం. డక్కి లాంటి ఆకారమె కలిగి వుంటుంది. పూర్వం ఏ శు భకార్యం జరిగినా డప్పు వాయించేవారు.పండుగల,పబ్బలకు పీరీలకు, అమ్మవారి జాతరలలో కూడా వాయిస్తారు. ముఖ్యంగా దండోరా వేయడానికి పల్లెల్లో దీనిని ఎక్కువగా వాడుతారు. ఇప్పుడు వాయించే మాదిగ మహారాజులు లేకనే అవి అంతరించి పోతున్నాయి.ఏ కార్యానికి అయిన పూర్వీకుల కాలంలో గతంలో అత్యంత ప్రామాణికంగా వాడేవారు. ఈ డప్పును పూర్వకాలంలో మాదిగ కులస్తులు ఇప్పటికీ వారే ఎక్కువగా వాయిస్తున్నారు. వారు తప్ప డప్పు మరెవ్వరికి రాదు. గతంలో వారు జంతువుల చర్మాలతో ఈ డప్పును తయారుచేసేవారు. ఇప్పుడు ప్రస్తుత పరిస్థితుల్లో జంతువుల చర్మాలతో కాకుండా కవర్లతో వివిధ రకాలుగా తయారవుతున్నాయి. గతంలో పెళ్లైనా, చావైనా డప్పుదెబ్బ పడాల్సిందే..ఇప్పుడు ఆ పరిస్థితులు అన్ని నేలకొరిగాయి. డప్పు కొట్టే వాళ్ళు అంతగా దోరకడం లేదు.ఎనకటి మనుషులే ఒక్కరు ఇద్దరు తప్పితే సరికొత్త రకం ముందుకు రావడం లేదు.చాలామంది మేధావులు మాదిగల డప్పు విలువ మాదిగల విలువలు తెలిసిన వాళ్ళు డప్పు వాయిద్యాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ ఉపయోగిస్తారు.



ఆదిమానవుడు వంటరిగా అడవిలో ఉన్నపుడు తన ఉనికిని మరొకరికి తెలియజేయడానికి, సంకేతంగా, ప్రమాద హెచ్చరిక చేస్తుంది.ఈ డప్పును రెండు కర్రలతో వాయిస్తారు. అందులో లావుగా, పొట్టిగా ఉన్న కర్రను కుడి చేతితో పట్టుకుంటారు. దీణిని సిర్రా అంటారు. ఇది డప్పులో క్రింది వైపు కొట్టడానికి వాడుతారు. సన్నగా, పొడవుగా ఉన్న కర్ర సిట్టికెన్న పుల్ల ను ఎడమ చేతితో పట్టుకుంటారు. దీనిని డప్పుపై పై భాగంగా వాయించడానికి ఉపయోగిస్తారు. అందులో సిర్రా లయను సృష్టించగా,సిటికెన్న పుల్ల లయ వేగాన్ని నియంత్రిస్తుంది.ఏదైనా పూర్వకాలపు వైభవాన్ని తేవడం అనేది మరో జన్మ ఎత్తిన తెగలమా అని అనిపిస్తుంది. నేటినాటి తరానికి స్ఫూర్తి సందేశం కలగలంటే అది ఉండాలంటే. వాటిని కాపాడు కునే బాధ్యత ఎంతైనా ఉందని అనిపిస్తుంది.మరో సంచికలో ప్రత్యేకతలతో.

# ప్రపంచ ఫోటో గ్రఫీ 186వ దినోత్సవ సంబరాలు



ఆసిఫాబాద్, ఆగస్టు 19 (ప్రజాజ్యోతి)

ప్రపంచంలో ఏదైనా మిగిలి ఉందంటే జ్ఞాపకార్థం కేవలం ఫోటో మాత్రమేనని అనాలి. చిన్నవయసులో ఎలా ఉన్నామని అడిగితే తల్లిదండ్రులు దాచిపెట్టిన ఆనాటి ఆల్బమ్స్ తీసి ఫోటోలను చూపిస్తారు. అవి చూసి అప్పుడు నేను అలా ఉన్నానా.. ఎంత అద్భుతంగా ఉన్నానో అంటూ. మనల్ని మనం గుర్తు పట్టనంతగా మనం మారిపోయి ఉన్నప్పుడు మనం ఇలా ఉన్నామని గుర్తు చేసేదే ఫొటోగ్రాఫర్ తీసిన ఫోటోలు. ఇలా ప్రత్యేకంగా ఫొటోగ్రాఫర్ గురించి ఎంత చెప్పిన తక్కువగానే ఉంటుంది. ప్రపంచ ఫోటో గ్రఫీ 186వ దినోత్సవం సందర్భంగా ఆసిఫాబాద్,వాంకిడి ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో పట్టణంలో యూనియన్ సభ్యులు స్థానిక సలీమ్ ఫోటో స్టూడియో నందు ఫోటో గ్రాఫర్స్ పితామహుడు లూయిస్ మండె డాగ్యురె చిత్రపటానికి పులమాల వేసి నివాళులు అర్పించారు. జిల్లా ప్రెసిడెంట్ షేక్ సమీర్,మండల ప్రెసిడెంట్ సందీప్, ప్రధాన కార్యదర్శి వివేక్,వైస్ ప్రెసిడెంట్ రాజేష్, కుటుంబ భరోసా ఇంచార్జి,సతీష్, ముందుగా యూనియన్ సభ్యులు కేక్ కటింగ్ చేసి సంబరాలు జరుపుకుని, అనంతరం స్థానిక గవర్నమెంట్ ఆసుపత్రిలో రోగులకు అరటి పండ్లు, బ్రేడ్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆసిఫాబాద్,వాంకిడి ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దేశ రక్షణ కేవలం బిజేపితోనే సాధ్యమవుతుంది: మల్లికార్జున్ యాదవ్

ఆసిఫాబాద్, ఆగస్టు 19 (ప్రజాజ్యోతి)

బిజెపి ఆసిఫాబాద్ జిల్లా జనరల్ సెక్రెటరీ ఎన్నికైన అరిగెల మల్లికార్జున్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. తనను భారతీయ జనతా పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీగా నియమించినందుకు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాం చందర్ రావుకి, పార్లమెంట్ సభ్యుడు నగేష్ కి, సిర్పూర్ శాసన సభ్యుడు డా. పాల్వాయి హరీశ్ బాబుకి,జిల్లా అధ్యక్షుడు ధోని శ్రీశైలంకి,వన్ నేషన్ వన్ ఎలక్షన్ జిల్లా కన్వీనర్ అరిగెల నాగేశ్వర్ రావుకి, అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ.. పార్టీ ఇచ్చిన అవకాశాన్ని ఒక పదవిగా కాకుండా భాధ్యతగా భావించి పార్టీ బూత్ స్థాయి నుంచి బలోపేతానికి పనిచేస్తానని,దేశ రక్షణ కేవలం బిజేపితోనే సాధ్యమవుతుందని మాట్లాడారు.



# నా భర్త భూమి నాదే కాదు అంటున్నారు

## నాపై దాడి చేసి ఇంట్లో నుంచి వెళ్లగొట్టి భూమిని లాక్కుంటున్నారు

## - వృద్ధురాలు జనుప మల్లమ్మ ఆవేదన

కాసిపేట, ఆగస్టు 19 (ప్రజా జ్యోతి)



నా భర్త భూమి నాది కాదు అంటున్నారని, నాకే సంబంధం లేదని తప్పుగా ప్రచారం చేస్తున్నారని, నాపై దాడి చేసి ఇంట్లో నుంచి వెళ్లగొట్టి భూమిని లాక్కుంటున్నారని, నాకు న్యాయం చేయాలని జనుప మల్లమ్మ అనే వృద్ధురాలు ఆవేదన వ్యక్తం చేసింది. మంగళవారం కాసిపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వృద్ధురాలు జనుప మల్లమ్మ తన కుటుంబ సభ్యులు, స్థానికులతో కలిసి తన ఆవేదన వ్యక్తం చేసింది. వృద్ధురాలు మాట్లాడుతూ కాసిపేట గ్రామ పంచాయతీ శివారులోని 213 సర్వే నెంబర్ లో గల రెండు ఎకరాల భూమి తన భర్త భూమయ్య పేరు ఉండగా భర్త చనిపోవడంతో కొడుకు జనుప రాంచందర్ పేరుపై పత్రాలు చేసుకున్నారన్నారు. కొడుకు చనిపోవడంతో కోడలు జనుప అల్లిక నాపై దాడి చేసి నా ఇంట్లో నుంచి వెళ్లగొట్టిందన్నారు. వృద్ధురాలైన నన్ను కనీసం పట్టించుకోవడంలేదని, ఇంట్లోకి రానిస్త లేదని కన్నీరు మున్నీరయ్యారు. నా భర్త భూమి నాకు హక్కు ఉందని, కానీ కోడలు కొంత మందితో కలిసి నన్ను కొట్టి నా ఇంట్లోకి రానిస్తలేదన్నారు. మా భూమిని వేరే వాళ్ళతో కలిసి మొత్తం తీసుకోవాలని చూస్తుందని, భూమి మొత్తం తీసుకుంటే నేను ఎలా జీవించాలని ఆవేదన వ్యక్తం చేసింది. లంక లక్ష్మణ్, కుర్మ నర్సయ్య అనే గ్రామ పెద్ద మనుషులు నా తరుపున న్యాయం కోసం ఎవరు మాట్లాడినా వారిపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. నన్ను ఎవరూ పట్టించుకోవడం లేదని, నాకు జీవన ఆధారం లేదని, దీని కారణంగా నా భర్తకు సంబంధించిన భూమి విషయంలో సీనియర్ సిటీజన్ యాక్ట్ ప్రకారం నాకు న్యాయం చేయాలని వేడుకుంది. ఈ సమావేశంలో కూతురు గౌరి భాగ్య లక్ష్మీ, గొడిసెల బాలయ్య, నిచ్చకోల పోషం తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక శిబిరం ద్వారా ఉపకర ణాలకు వికలాంగుల ఎంపిక ..జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 19,( ప్రజా జ్యోతి)



ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేసి ఉపకరణాలు పంపిణీకి విక లాంగులను ఎంపిక చేయడం జరుగుతుంది అని ఆదిలాబా ద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా అ న్నారు. విద్యాశాఖ తెలంగాణ సమగ్ర శిక్ష హైదరాబాద్, అలి మ్ కొ ఆధ్వర్యంలో మంగళవా రం ఆదిలాబాద్ డివిజన్ పరి ధిలోని తిరుమల తిరుపతి దేవస్థానం కల్యాణ మండపం లో దివ్యాంగుల కొరకు ప్రత్యే కంగా ఉపకరణాలు అందజే సేందుకు,గుర్తింపు నిర్ధారణ శిబిరం ఏర్పాటు చేసిన కార్య క్రమానికి జిల్లా కలెక్టర్ రాజర్షి షా పాల్గొని పలు కౌంటర్లను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ 4విద్యాశాఖ తెలంగాణ సమగ్ర శిక్ష హైదరాబాద్ అలి మ్ కో ఆధ్వర్యంలో మంగళవా రం డివిజన్ పరిధిలోని తితిదే కల్యాణ మండపంలో ఈ కార్య క్రమాన్ని ఏర్పాటు చేయడం జ రిగిందని ఆన్నారు. ఇదే కా ర్య క్రమం నేడు (బుదవారం) ఉ ట్నూరు డివిజన్ కొమరం భీం కాంప్లెక్స్ వికాసం పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించ డం జరుగుతుందని తెలిపారు. దివ్యాంగుల కొరకు ప్రత్యేకంగా ఉపకరణాలు అందజేయుటకు గుర్తింపు నిర్ధారణ శిబిరం ఏ ర్పాటు చేయడం జరిగిందనీ, ఈ శిబిరంలో వైద్యులు దివ్యాం గులను పరీక్షించి ఉపకరణాలు అవసరమైన దివ్యాంగులను గుర్తించి వారికి ఉచితంగా ఉప కారణాలను అందజేయడానికి సిఫారసు చేస్తారని ఆన్నారు. ఈ సందర్భంగా పలు కౌంటర్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెచ్ ఐ, ఎం ఆర్, తదితర కౌంటర్లను సందర్శించి నమోదు వివరాల ను అడిగి తెలుసుకున్నారు. శి బిరానికి హాజరయ్యే ప్రత్యేక అ వసరాలు గల పిల్లలు దివ్యాం గులు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని ఆన్నా రు.

# ప్రశాంత వాతావరణంలో పండుగను జరుపుకోవాలని

## ౹౼-బోథ్, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ వెంకటేశ్వరరావు

బోథ్, ఆగస్టు, 19 (ప్రజా జ్యోతి)

బోథ్ మండల కేంద్రంలోని షాదీఖానాలో ఏర్పాటుచేసిన శాంతి కమిటీ సభ్యులతో మంగళవారం సిఐ ఏ వెంకటేశ్వరరావు సమావేశమయ్యారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటువంటి గొడవలకు తావు లేకుండా శాంతి సామరస్యాలతో పండుగలను నిర్వహించుకోవాలని సూచించారు. అలాగే గణేష్ మండపాల వద్ద అసాంఘిక కార్యకలాపాలకు చోటు లేదని తెలిపారు. ముఖ్యంగా డీజే లకు అనుమతి లేదని తెలిపారు. కులమతాలకతీతంగా పండుగలను నిర్వహించుకోవాలని కోరారు. అంతేకాకుండా గణేష్ మండపాల వద్ద విద్యుత్ పరంగా తగు జాగ్రత్తలను తీసుకోవాలని తెలియజేశారు. గణేష్ నిర్వాహకులు ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని, పీస్ కమిటీ సభ్యులు తమకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సై శ్రీ సాయి, శాంతి కమిటీ సభ్యులు, యువకులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

